విశాలాంధ్ర

ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

ఆదివారం 16 నవంబరు 2025 8 పేజీలు

ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటుకు చర్యలు

–ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : రాష్ట్రంలో ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందని ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా నిర్వహించిన 'గిరిజన స్వాభిమాన ఉత్సవాలు - 2025' జాతీయ గౌరవ దినోత్సవ ముగింపు కార్యక్రమం శనివారం రాజమహేంద్రవరం కలెక్టరేట్‌లో జరిగింది.

ఇన్‌ఛార్జి జిల్లా కలెక్టర్ వై. మేఘా స్వరూప్, రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జిల్లా గిరిజన సంక్షేమ సాధికారిత అధికారిణి కె.ఎన్. జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముందుగా మొక్కలు నాటడం, జ్యోతిప్రజ్వలన అనంతరం స్వర్ణాంధ్ర - స్వచ్ఛ్ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ముఖ్య అతిథి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ, మన రాష్ట్రంలోనే ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందని తెలిపారు. గిరిజనుల సంక్షేమం కోసం కేంద్రంలోని 9 మంత్రిత్వ శాఖలు కలిపి 23 ముఖ్య పథకాలు రూపొందించాయని తెలిపారు. గిరిజన విద్యార్థినులు సంప్రదాయ వస్త్రధారణతో చేసిన నృత్య ప్రదర్శనలు అభినందనీయమని పేర్కొన్నారు. బ్రిటిష్ వలసవాదానికి వ్యతిరేకంగా గిరిజనుల హక్కుల కోసం పోరాడిన బిర్సా ముండా భారత స్వాతంత్ర్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన యోధుడని ఆమె పేర్కొన్నారు. తక్కువ వనరులు ఉన్నా పట్టుదలతో ఏ లక్ష్యాన్నైనా సాధించ వచ్చని యువతకు ప్రేరణనిచ్చే వ్యక్తిత్వం "బిర్సా ముండా"దని సూచించారు. ఇన్‌ఛార్జి కలెక్టర్ వై. మేఘా స్వరూప్ మాట్లాడుతూ, నవంబర్ 1 నుంచి 15 వరకు బిర్సా ముండా జాతీయ గౌరవ దినోత్సవాలు అన్ని మండలాల్లో విజయ వంతంగా జరిపినట్లు తెలిపారు. విద్యార్థుల్లో చైతన్యం పెంపొందించేందుకు పెయింటింగ్, సాంస్కృతిక పోటీలను నిర్వహించినట్లు వివరించారు.

ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ, దేశ సాంస్కృతిక పరిరక్షణలో గిరిజనులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. వాజపేయి నుండి మోదీ వరకు గిరిజనులకు అత్యున్నత గౌరవం లభించిందని గుర్తుచేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ/ఎస్టీ కమిషన్ సభ్యుడు కొండారెడ్డి హరహర వరప్రసాద్, కె ఆర్ ఆర్ సి ఎస్డిసి కె. భాస్కర్ రెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కె.ఎన్. జ్యోతి, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

న్యాయవాదుల సంక్షేమానికి "ఆలా" పోరాటం

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : న్యాయవాదులకు ప్రత్యేక భద్రత చట్టం, ఉచిత కార్పొరేట్ వైద్య సేవలు అమలు చేయాలని " ఆంధ్ర లాయర్స్ అసోసియేషన్ " ఆధ్వర్యంలో విజయ వాడ ప్రెస్ క్లబ్‌లో జరిగిన మీడియా సమావేశంలో "ఆలా" అధ్యక్షులు ఎమ్. రాజారామ్, ప్రధాన కార్యదర్శి మేడా శ్రీనివాస్ సంయుక్తంగా కోరారు . చట్టాలపై గౌరవం, న్యాయవ్యవస్థల పట్ల భయం లేకుండా రోజు రోజుకు నేర వ్యవస్థ బలంగా పెరుగుతుందన్నారు. ఈ కారణాలతో న్యాయవాదులకు భద్రత లేకుండా పోతున్నదని, న్యాయవాద కుటుంబాలకు రక్షణ లేకపోతుందని అన్నారు. వృత్తి ధర్మంగా విధులు నిర్వహిస్తున్న న్యాయవాదులపై విచక్షణా రహితంగా దాడులు జరుగుతున్నాయని, . అనేక ఘటనల్లో సంఘ విద్రోహులు న్యాయవాదులను పాశవికంగా హత్యలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయవాదుల ▶మిగతా 2లో..

సమాజ పరిశుభ్రత బాధ్యతగా స్వీకరించాలి

కలెక్టరు కె.వెట్రిసెల్వి

విశాలాంధ్ర- ఏలూరు: జిల్లా కలెక్టరేటు జిల్లా కలెక్టరు ప్రాంగణంలో మూడవ శనివారం నిర్వహించే "స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా "వ్యక్తిగత, సమాజ పరిశుభ్రత" అనే థీమ్ తో జిల్లా కలెక్టరేటు ఉద్యోగులు, విద్యార్థిని, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి, గోదావరివనంలో పూల మొక్కను జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని,దీనివల్ల వ్యాధులకు దూరం కావచ్చన్నారు.పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలని, పుట్టినరోజు,పెళ్లిరోజు వంటి రోజులలో మొక్కలను నాటి వాటిని పరిరక్షించడం ఒక అభిరుచిగా చేసుకోవాలన్నారు.ప్రతి నెల మూడవ శనివారం పట్టణ, గ్రామీణ ప్రాంతాలు, ప్రభుత్వ, ప్రభుత్వ యేతర సంస్థలలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర దినోత్సవంగా పాటిస్తున్నట్టు తెలిపారు. బహిరంగ మూత్రవిసర్జన, మలవిసర్జన నివారణకు అవగాహన కల్పించడం, నవ సమాజ నిర్మాణం కోసం పారిశుధ్యం ప్రోత్సహించడానికి దృష్టి సారించాలన్నారు. కమ్యూనిటీ టాయిలెట్లు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలతో పాటు చుట్టూ పరిశుభ్రత డ్రైవ్‌లను నిర్వహించాలని సూచించారు. రెస్టారెంట్లు, హోటళ్లు, కర్రీపాయింట్లు, ఫుడ్ తోపుడు బండ్లు, తదితర విక్రయశాలల వద్ద పరిశుభ్రత పాటించేలా చూడాలన్నారు. ఆహార పదార్థాలను తయారు చేసేటప్పుడు, వడ్డించేటప్పుడు చేతులను పరిశుభ్రంగా కడుక్కోవాలని, ▶మిగతా 2లో..

బాబురావుకు ఘన నివాళి

విశాలాంధ్ర-ఏలూరు: సీపీఎం నాయకులు చింతకాయల బాబురావు సంస్మరణ సభ శనివారం ఏలూరు పవర్ పేటలోని సీపీఎం జిల్లా కార్యాలయంలో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ. రవి అధ్యక్షతన జరిగింది. బాబురావు చిత్రపటానికి సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి. బలరాం పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు పి. మంగరాజు గీతాన్ని ఆలపించగా సభకు విచ్చేసిన నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు పూలతో బాబురావు చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. సభకు వక్తలుగా విచ్చేసిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి. బలరాం, సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య,సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఏలూరు జిల్లా నాయకులు యు.వెంకటేశ్వరరావు,సిపిఐ (ఎంఎల్) నాయకులు ఎం.ఎస్.నాగరాజు, ▶మిగతా 2లో..

బాదుడే...బాదుడు

విశాలాంధ్ర-పోలవరం: మండలంలో గ్యాస్ సిలెండర్ రేట్లు అధికంగా పెంచి ప్రజల వద్ద నుండి భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే.... పోలవరం మండలంలో రోజుకు వందలాదిగా సిలెండర్‌లు అమ్ముడవుతున్నాయి. ఒక్కొక్క గ్యాస్ బండ ధర కంపెనీ రేటు రూ.835 రూపాయలు ఉండగా కంపెనీ నుండి సుమారు 20 కిలోమీటర్లు దాటితే వాహనం ధర రూ.30లు కలిపి చెల్లించే విధంగా కంపెనీ నిర్ణయించింది. సరఫరాదారులు దీనికి విరుద్ధంగా ఒక్కొక్క గ్యాస్ బండకు రూ.950 నుండి రూ.970 వరకు వసూలు చేస్తున్నారని వినియోగదారులు ▶మిగతా 2లో..

గ్రంథాలయ వారోత్సవాలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-ముదినేపల్లి : ముదినేపల్లి గ్రేడ్ 3 శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కామినేని మాట్లాడుతూ ఈ వారోత్సవాలను విద్యార్థులు, పుస్తక పఠన ప్రియులు అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతిరోజు జరిగే కార్యక్రమాలలో విద్యార్థులతో పాటు మహిళలు, గ్రామస్తులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నిమ్మగడ్డ కైకమ్మ, ఎంపీడీవో వై. రామకృష్ణ, గ్రంథాలయాధికారిణి ఎం. శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం : జంగారెడ్డిగూడెం చత్రపతి శివాజీ త్రి శతజయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు జిల్లాస్థాయిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, యువజన సర్వీసుల శాఖ సెట్ వెల్ ఆధ్వర్యంలో యువజన ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన అనేక పోటీల్లో జంగారెడ్డిగూడెంలోని చత్రపతి శివాజీ త్రి శతజయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటి చెప్పి జిల్లాస్థాయిలో కళాశాలకు మంచి గుర్తింపు తెచ్చారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యు. ప్రసాద్ బాబు తెలిపారు. కే.సాయి బాంధవి కథా రచన పోటీలలో మూడో స్థానాన్ని కైవసం చేసుకుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. ప్రసాద్ బాబు మాట్లాడుతూ జిల్లా స్థాయి యువజన ఉత్సవాలలో ప్రత్యేక ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తూ విద్యార్థులు క్రమశిక్షణ కార్యదీక్షతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. కళాశాల ఐ క్యూ ఏ సి కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. మధు మాట్లాడుతూ విద్యార్థులు జిల్లా స్థాయిలో యువజన ఉత్సవాలలో పాల్గొని కళాశాలకు మంచి పేరు తీసుకురావటం శుభపరిణామం అన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి. శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి పోటీల్లో పాల్గొనడం ద్వారా వారిలో పోటీతత్వం సామాజిక అవగాహన సాంఘిక చైతన్యం కలుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర -ముదినేపల్లి : రైతులు దళారుల బారిన పడి నష్టపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని టీడీపీ నియోజకవర్గ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు రైతులను కోరారు. మండలంలోని వడాలి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత ప్రమాణంతో తన పంటను కనీస మద్దతు ధర కన్నా తక్కువకు విక్రయించుకోవలసిన పనిలేదన్నారు. దళారులు, మధ్యవర్తులు, మిల్లర్ల చేతిలో నష్టపోకుండా రైతులు తమ ధాన్యాన్ని విక్రయించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో బి.వేణుమాధవ్, రైతులు కట్టా కోటయ్య, మారగాని వీర శంకర్రావు, కట్టా రామయ్య, గొర్రెల అర్జునరావు, అనగాని రాంబాబు, విఏఏ సంధ్య, వీఆర్వో పద్మావతి, యూనిట్ ఇన్‌చార్జి వీరమల్లు శేషు తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్లు ప్రారంభం

విశాలాంధ్ర- ఉంగుటూరు: హాస్టల్‌లో బాలికలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని ఉంగుటూరు గ్రామ సర్పంచ్ బండారు సింధు మధుబాబు అన్నారు. శనివారం ఉంగుటూరు బాలికల హాస్టల్‌లో రూ. 3 లక్షలు నిధులతో నిర్మించిన మరుగుదొడ్లను ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రామారావు, ఉపసర్పంచ్ పాతూరి జగదీశ్, హాస్టల్ వార్డెన్ మాధవి, వార్డ్ మెంబర్ తిప్పని మల్లేశ్వరి, రాంబాబు, రెడ్డి హేమ చంద్, పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : రైతు పండించే ధాన్యం పంటను దళారులకు అమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో విక్రయించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి పోసారావు తెలిపారు. మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణంలో పిఎసిఎస్ సొసైటీ వద్ద కూటమి పార్టీల నాయకుల ఆధ్వర్యంలో శనివారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పరింపూడి పంచాయతీ సర్పంచ్ ముప్పిడి విజయ కుమారి, సొసైటీ అధ్యక్షులు దుగ్గిన శ్రీనివాస్, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యురాలు గంగిరెడ్ల మేఘలాదేవి, జనసేన పట్టణ అధ్యక్షులు మాదేపల్లి శ్రీనివాస్, తహసీల్దార్ నాగరాజు, బొబ్బర చినరాజు,కూటమి పార్టీల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

ఘన నివాళి
(1వ పేజీ తరువాయి)

సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఏలూరు జిల్లా నాయకులు సాలి రాజశేఖర్, సిపిఐ ఏలూరు జిల్లా సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.ఎన్.వి.డి. ప్రసాద్,జిల్లా నాయకులు గుడిపాటి నరసింహారావు మాట్లాడుతూ బాబురావు ఒక కార్మికునిగా, రైస్ మిల్ డ్రైవర్ గా పనిచేస్తూ సిఐటియు నాయకునిగా, సిపిఎం,నాయకునిగా బాధ్యతలు స్వీకరించి కష్టజీవులకు అండగా,దోపిడి వర్గాలకు వ్యతిరేకంగా పనిచేశారన్నారు. ఒక కమ్యూనిస్టుగా తుది శ్వాస వరకు తన జీవితాన్ని గడపడం ఎంతో గొప్ప విషయమని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. నాగమణి, ఆర్. లింగరాజు, జి. రాజు,కె.శ్రీనివాస్,పి.రామకృష్ణ, జిల్లా నాయకులు తామ ముత్యాలమ్మ, జి. వెంకట్రావు, ఎస్. మహంకాళి రావు,ఎ.శ్యామల రాణి, పి. సూర్యరావు, ఏలూరు సిటీ నాయకులు పి.రవికుమార్, అరుణ కుమారి, ఎం.ఇస్సాకు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతగా స్వీకరించాలి
(1వ పేజీ తరువాయి)

చేతికి తప్పనిసరిగా గ్లౌజులు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు, పరిపాలన అధికారి నాంచారయ్య, సెట్‌వెల్ సిఇవో కె.యస్.ప్రభాకరరావు, జిల్లా కలెక్టరేటు సూపరింటెండెంట్లు, ఉద్యోగులు, జిల్లా రెడ్ క్రాస్ కార్యదర్శి బి.బెన్నీ, సభ్యులు యం.చంద్రశేఖర రావు, రెడ్‌క్రాస్ కమిటీ, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు, ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఆలా పోరాటం
(1వ పేజీ తరువాయి)

ఆత్మస్థైర్యాన్ని భయపెట్టే విధంగా రెచ్చిపోతున్నా, న్యాయవాదులకు కష్టమొచ్చినా అసాంఘిక శక్తులు భయభ్రాంతులకు గురి చేస్తున్నా న్యాయ వాదుల మొర, వారి కుటుంబీకుల ఆర్తనాదాలు వినే పరిస్థితులు నేడు కానరావటం లేదన్నారు. కొన్ని పరిస్థితుల్లో న్యాయవాదులు ఇచ్చే ఫిర్యాదులను సైతం పట్టించుకోవటం లేదని పేర్కొన్నారు. న్యాయవాదులకు, న్యాయవాద వృత్తికి ఒక అండగా, భరోసాగా వుండే న్యాయ వ్యవస్థను న్యాయవాదుల దరికి చేర్చటమే లక్ష్యంగా "ఆంధ్ర లాయర్స్ అసోసియేషన్ " అంతిమ లక్ష్యం అని తెలిపారు.

"ఆలా" అధ్యక్షులు ఎం.వి రాజారామ్, ప్రధాన కార్యదర్శి మేడా శ్రీనివాస్ సారథ్యంలో త్వరలో జరగబోవు ఆంధ్ర బార్ కౌన్సిల్ ఎన్నికలకు కొంతమంది ఆదర్శవంతమైన సమర్థులను " ఆలా " తరుపున పోటీలో నిలవటానికి ప్యానల్‌ను సిద్ధం చేస్తున్నట్టు తెలిపారు.

బాదుడే బాదుడు
(1వ పేజీ తరువాయి)

ఆరోపిస్తున్నారు. అంటే దీన్ని బట్టి చూస్తే రోజుకు పోలవరం మండలంలో గ్యాస్ సిలిండర్ పైనే ప్రజలపై రూ.10 వేలు రూపాయలు అధిక భారం వేస్తూ నెలకు లక్షల్లో వ్యాపారం చేస్తున్నారని తెలుస్తుంది. ఎక్కువ శాతం కమర్షియల్, వ్యాపారస్తులకు గ్యాస్ బండలను అమ్ముకుని ఈ కంపెనీదారులు జేబులు నింపుకుంటున్నారు. గ్యాస్ బుక్ చేసుకున్న వారు ఈ గ్యాస్ బండలు వస్తాయని ఎదురుచూస్తూ వ్యాపారుల దగ్గర బండ రూ.1000 చొప్పున కొనుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నదని గ్యాస్ ఖాతాదారులు వాపోతున్నారు. కూటమి ప్రభుత్వం మాత్రం సంవత్సరానికి మూడు బండలు ఇస్తున్నప్పటికీ ఏజెన్సీ కంపెనీదారులు పేద ప్రజలను మోసం చేస్తూనే ఉన్నారు. కొంతమంది గ్యాస్ ఏజెన్సీదారులు వాహనదారులకు జీతాలు ఇవ్వకుండా గ్యాస్ అమ్మిన కమీషన్ తీసుకోవాలని చెప్పడంతో వారు వ్యాపారస్తులపైనే వ్యామోహం చూపిస్తున్నట్లు తెలుస్తుంది. కొన్ని ఏజెన్సీ కంపెనీల వారు పోలవరం మండలంలో గ్యాస్‌కు సంబంధించిన కార్డులు లేనప్పటికీ బ్లాక్ లోనే అమ్మేసుకుంటున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఒక కంపెనీ అయితే పోలవరం గ్రామం మధ్యలో గ్యాస్ ఏజెన్సీ కార్యాలయం రూపంలో గోడౌన్ పెట్టి వాటిలో సుమారు 30 నుండి 40 బండలు నిల్వ ఉంచుతున్నారు. దీంతో సమీపంలో ఉన్న ఆలయం, ట్యూషన్ సెంటర్లు, గ్రామ ప్రజలు తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అసలు గ్రామం మధ్యలో గోడౌన్ పెట్టడానికి అనుమతులు లేవు. దానికి ఇన్సూరెన్స్, ఫైర్ సర్టిఫికెట్ ఇచ్చారా లేదా అన్నది కూడా ప్రశ్నార్థకమే. ఇక్కడ ఏదైనా ప్రమాదం జరిగితే కొన్ని వందల మంది ప్రాణాలు గాలిలో కలిసిపోయే ప్రమాదం వుంది. ఇప్పటికైనా ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించి ప్రజలపై పడుతున్న భారాన్ని తగ్గించాలని కోరుతున్నారు.

ఈ విషయంపై పోలవరం తహసీల్దారును వివరణ కోరగా గతంలో ఈ విషయం తన దృష్టికి వచ్చిందని, గ్యాస్ ఏజెన్సీదారులను పిలిచి అధిక ధరలకు విక్రయించవద్దని హెచ్చరించామని అన్నారు. మళ్లీ ఒకసారి ఆకస్మిక తనిఖీ చేస్తానని, ధరలు పెంచి అమ్మితే వారిపై తగిన చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలన్నదే ప్రభుత్వం లక్ష్యం

విశాలాంధ్ర - గణపవరం: గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన, నాణ్యమైన ఆరోగ్య సేవలను అందించటమే లక్ష్యంగా ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఉంగుటూరు నియోజకవర్గ శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన గణపవరం గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (ప్రభుత్వ ఆసుపత్రి)లో సుమారు రూ. 50 లక్షల అంచనా వ్యయంతో నిర్మించబోయే బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించటంలో విఫలమైన గత వైసీపీ ప్రభుత్వం నేడు ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యతనిస్తూ పరిపాలన సాగిస్తున్న కూటమి ప్రభుత్వంపై బురదచల్లటం సరికాదన్నారు ఈ కార్యక్రమంలో జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, మండలాల అధ్యక్షులు, గ్రామాల అధ్యక్షులు, కార్యకర్తలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, వీర మహిళలు, తెలుగు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతతో ఆరోగ్యవంతమైన జీవితం

విశాలాంధ్ర - గణపవరం: ప్రతి గ్రామంలో పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని అప్పుడే ప్రతి మనిషి ఆరోగ్య వంతమైన జీవితం కలిగి ఎక్కువగా కాలం జీవించవచ్చని ఉంగుటూరు శాసన సభ్యులు పత్సమట్ల ధర్మరాజు అన్నారు. శనివారం గణపవరం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో జరిగిన స్వచ్ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వ్యక్తిగత, సమాజ పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కొరకు ర్యాలీ నిర్వహించి, మానవహారం, ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మూరా అలంకారం, తహసీల్దార్ వైకెవి అప్పారావు, ఎంపీడీవో ఆర్. బేబీ శ్రీలక్ష్మి, డిప్యూటీ ఎంపీడీవో పల్లి వెంకట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అప్పలరాజు మృతి వామపక్ష ఉద్యమాలకు తీరని లోటు

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం : ఎంసిపిఐయు జిల్లా మాజీ కార్యదర్శి పెనుమత్స అప్పలరాజు శనివారం ఉదయం మృతి చెందారని, ఆయన మృతి వామపక్ష ఉద్యమానికి తీరని లోటని జంగారెడ్డి గూడెం మండల వామ పక్ష నాయకులు తెలిపారు. ఆయన మరణ వార్త తెలిసిన వెంటనే వామపక్ష నాయకులు ఆయన ఇంటికి వెళ్ళి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. సీపీఐ నాయకులు జంపన రమణ రాజు, సీపీఎం నాయకులు సూర్యారావు, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు కె.వి రమణ, గుడిసె వాసుల సంఘం నాయకులు వంగా గోపి, సిఐటీయు నాయకులు ఎస్.కె సుభాషిని, ప్రగతిశీల మహిళా సంఘం నాయకులు కె.రామలక్ష్మి అప్పలరాజు భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జంగారెడ్డిగూడెం ఏరియాలో వామపక్ష ఐక్యకార్యాచరణ కమిటీ ఉద్యమాలలో అప్పలరాజు చాలా చురుకైన పాత్ర వహించే వారని నిస్వార్థంగా ప్రజా సేవ చేస్తూ చివరి కంటూ నిలబడ్డారని అటువంటి వారిని కోల్పోవడం బాధాకరమని అన్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

భక్తుడు పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగించిన ద్వారకా తిరుమల పోలీస్

విశాలాంధ్ర-ద్వారకాతిరుమల : ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి దర్శనార్థం శనివారం ఉదయం విజయవాడ నుండి మోటార్ సైకిల్ పై విజయవాడ మొగల్రాజపురానికి చెందిన రాయవరపు వెంకట సాయి దుర్గా ప్రసాద్ వస్తుండగా ఫోను మార్గమధ్యంలో పడిపోయింది. దీంతో ద్వారకాతిరుమల పోలిస్ స్టేషన్‌లో ఫిర్యాదు చెయ్యగా, ఎస్సై వెంటనే స్పందించి సదరు ఫోను లొకేషన్ ఆధారంగా సూర్యచంద్రరావు పేట గ్రామ పొలాల్లో ఒక గేదెల కాపరికి దొరికి అతని వద్ద ఉన్నట్లుగా గుర్తించి సదరు ఫోనును ఫిర్యాదిదారుకు అందించారు.

ఎమ్మెల్యే కామినేని ముదినేపల్లిలో సుడిగాలి పర్యటన

విశాలాంధ్ర -ముదినేపల్లి : పలు అభివృద్ధి , ప్రారంభోత్సవాలతో పాటు గ్రంథాలయ వారోత్సవాలు , ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి దేవస్థానం షష్టి ఉత్సవాల ఏర్పాట్లపై సమీక్షా సమావేశాన్ని ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ నిర్వహించారు. ముదినేపల్లి మండలం

సింగరాయపాలెం చేవూరుపాలెం సెంటర్లో వేంచేసి ఉన్న శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరుని దేవాలయ షష్టి ఉత్సవాలు ఈనెల 26 నుండి నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాల ఏర్పాట్లపై ఎమ్మెల్యే డాక్టర్ కామినేని ఆలయ కళ్యాణ మండపంలో రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్ శాఖ, వైద్య, విద్యుత్, అగ్నిమాపక శాఖ, ఆలయ సిబ్బందితో సమీక్షా సమావేశంలో మాట్లాడారు. జిల్లాలోని ప్రసిద్ధిగాంచిన ఈ షష్టి ఉత్సవాలకు పలు ప్రాంతాల నుండి భక్తులు తరలివస్తారని వారికి ఎటువంటి అసౌకర్యం కలిగించకుండా విస్తృత ఏర్పాట్లు చేయాలన్నారు. స్వామివారి దర్శనం కోసం బారికేడ్లు, ధ్వజస్తంభం వద్ద క్యూ లైన్లు , స్వామివారి పుట్ట వద్ద రద్దీ లేకుండా చూడాలన్నారు.

బొమ్మినంపాడులో ధాన్యం కొనుగోలు కేంద్రం

మండలంలోని బొమ్మినంపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులు దళారుల బారిన పడి నష్టపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఆర్డీఓ అచ్యుత అంబరీష్, తహసీల్దార్ ఎస్.కె లతీఫ్‌పాషా, ఎంపీడీవో వై. రామకృష్ణ, సిఐ రవికుమార్, ఆలయ ఏసీ గంగా శ్రీదేవి, వివిధ శాఖల అధికారులు, టిడిపి మండల అధ్యక్షులు చల్లగుళ్ల శోభనాద్రిచౌదరి, బొర్రా చలమయ్య, కోడూరు శేషుబాబు, ఏఎన్‌బాబు, పోసిన పాండురంగారావు, వీరంకి వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్ రహిత సమాజంలో భాగస్వాములు కావాలి

విశాలాంధ్ర-భీమడోలు:డ్రగ్ రహిత సమాజ స్థాపనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని భీమడోలు ఎక్సైజ్ సీఐ ఎన్.కళ్యాణి అన్నారు. భీమడోలు శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రెండో రోజు శనివారం ఉత్సాహభరిత వాతావరణంలో కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. గ్రంథ పాలకుడు కే శ్రీనివాస్ ఆధ్వ ర్యంలో గ్రంథాల యాలలో ఆవశ్యక తపై అభివృద్ధి కమిటీ, విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ అధ్యక్షులు తుమ్మల

వెంకట ఉమామహేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎక్సైజ్ సీఐ ఎన్.కళ్యాణి మాట్లాడుతూ డ్రగ్స్ ఉచ్చులో పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని కోరారు. సెల్ వదిలి పుస్తకాల వైపు మరలాలని కోరారు. అనంతరం జరిగిన వక్తృత్వ పోటీల్లో కాలేజీ విద్యార్థులు పాల్గొని తమ సత్తా చాటారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సైలు శశిధర్, రామస్వామి, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మండే సుధాకర్, కళాశాల అధ్యాపకులు బాలు, పవన్ సుమ, కానిస్టేబుల్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-లింగపాలెం: రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పెట్టిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగించు కోవాలని ధర్మాజీగూడెం సొసైటీ అధ్యక్షులు నిమ్మగడ్డ సుధాకర్(సుధ)కోరారు. సొసైటీ పరిధిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఈయన ప్రారంభిం చారు. కొనుగోలు కేంద్రంవల్ల ధర్మాజీ గూడెం, కలరాయన గూడెం, అయ్యపురాజు గూడెం, టి. సి.హెచ్.ఆర్.పాలెం గ్రామాల రైతులకు ఉపయోగ పడుతుందని

అన్నారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయిస్తే ప్రభుత్వం వెంటనే డబ్బులు వారి ఖాతాలలో జమ చేస్తుందని చైర్మన్ తెలిపారు. కార్యక్రమంలో సహకార సంఘ డైరెక్టర్లు నందిగాం శ్రీకృష్ణ వర ప్రసాద్, సాయిల ఏడుకొండలు,సహకార సంఘ కార్యదర్శి ప్రకాశ రావు, సాగునీటి సంఘ అధ్యక్షులు మొరంపూడి ప్రసాద్, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాతూరి. శ్రీనివాసరావు(స్వామి) సిబంది,రైతులు పాల్గొన్నారు.

సారా బెల్ట్ షాపుల ద్వారా విక్రయిస్తే పీడీ యాక్ట్

విశాలాంధ్ర-లింగపాలెం: సారా తయారు చేసినా, విక్రయించినా పిడి యాక్ట్ కేసులు నమోదు చేస్తున్నామని ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఆవులయ్య తెలిపారు. విశాలాంధ్రతో ఈయన మాట్లాడుతూ బెల్టు షాపులు, సారా విక్రయాలను నియంత్రిం చేందుకు ప్రభుత్వం చట్టాలను అమల్లోకి తెచ్చిందన్నారు. ఈ చట్టాలను అమలు చేస్తూ సారావిక్రయాలు,బెల్టు షాపులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని అసిస్టెంట్ కమిషనర్ తెలిపారు. మద్యం మాదకద్రవ్యాల వల్ల ఎన్నో అనర్థాలు జరుగుతున్నాయని వీటికి అలవాటు పడిన కుటుంబాలు ఆర్థి కంగా చితికి పోతున్నాయని అన్నారు. వీటిని పరిగణలోకి తీసుకొని సారావిక్రయాలు,బెల్ట్ షాపులు లేకుండా చర్యలు చేపట్టామని తెలిపారు. ఏలూరు జిల్లాలో 140 గ్రామా లలో సారావిక్రయాలు జరుగుతున్నట్లు గుర్తించి ఈ గ్రామా లలో దాదాపుగా సారా తయారీ జరగకుండా అరికట్టగలిగామని పేర్కొన్నారు. వీటికి సంబంధించి నాగిరెడ్డి గూడెంలో ఇద్దరిపై, చాట్రాయి మండలం పోలవరంలో ఒకరిపై పిడి యాక్ట్ కేసులో నమోదు చేసే అరెస్టు చేశామని వివరించారు. జిల్లాలో ఇప్పటి వరకు 799 బైండోవర్ కేసులు నమోదు చేసి రూ.3.56 లక్షలు జరిమానా విధించామని తెలిపారు. ఎక్సైజ్ శాఖ చేపట్టే చర్యలకు, విధానాలకు ప్రజలు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

స్వచ్ఛ ఆంధ్రలో ఎమ్మెల్యే చింతమనేని

విశాలాంధ్ర-దెందులూరు: గ్రామాల్లో స్వచ్ఛత, పరిశుభ్రతను సమర్థవంతంగా అమలు చేసినప్పుడే స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమ లక్ష్యం చేకూరుతుందని,గ్రామాల్లో స్వచ్ఛత పరిశుభ్రత అమలుపై సంబంధిత అధికారులు మరింతగా కృషి చేయాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం దెందులూరు మండలం గోపన్నపాలెం గ్రామంలో జరిగిన స్వచ్ఛ దెందులూరు కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొని స్వయంగా గ్రామాల్లో ఉన్న

చెత్తను సేకరిస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచారు.గ్రామాల్లో బహిరంగ ప్రదేశాల్లో పడేసి ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను చెత్తను స్వయంగా తొలగిస్తూ స్థానిక గ్రామస్తులకు స్వచ్ఛత,పరిశుభ్రత అమలుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, ప్రభుత్వ అధికారులు సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

జీవితానికి పునాది మంచి పుస్తకమే

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : ఒక మంచి పుస్తకాన్ని చదివితే .. అవే నీ జీవితాన్ని మారుస్తాయని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు వబిలిశెట్టి కనకరాజు అన్నారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా భీమవరం కెజీఆర్ఎల్ కళాశాలలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన, గ్రంథాలయ ఉద్యమ నాయకుల చరిత్రపై విద్యార్థులకు వక్తృత్వ పోటీలను నిర్వహించారు. కనకరాజు మాట్లాడుతూ విద్యార్థి వ్యక్తిత్వ వికాసానికి మనో వికాసానికి గ్రంథాల యాలు మార్గ దర్శకాలని, భాషా పరిజ్ఞానం విషయ పరిజ్ఞానం, సాంకేతిక, ఆధ్యాత్మిక, ధార్మిక విషయాలన్నీ గ్రంథాల యాల్లో నిక్షిప్తంగా ఉంటాయన్నారు. కళాశాల కార్యదర్శి మెంటే మనోహర్, కోశాధికారి గన్నాబత్తుల శ్రీనివాస్ మాట్లాడుతూ 100 ఏళ్ల చరిత్ర కలిగిన గ్రంథాలయ ఉద్యమంలో ఆనాటి మహనీయులు అయ్యంకి వెంకట రమణయ్య, గాడిచర్ల సర్వోత్తమనాయుడు పల్లె పల్లెలో దేవాలయాలు, విద్యాలయాలతోపాటు గ్రంథాల యాలు కూడా ఉండాలని చేసిన ఉద్యమం సఫలీకృతం అయ్యిందన్నారు. కార్యక్రమ నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి

మాట్లాడుతూ చిరిగిపోయిన చొక్కా అయినా తొడుక్కో కానీ ఒక మంచి పుస్తకాన్ని కొనుక్కో అని కందుకూరి వీరేశలింగం అనే వారని అన్నారు.

అనంతరం పుస్తక ప్రదర్శన, 60 మంది విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించామని, గెలుపొందిన వారికి బహుమతులను అందించామన్నారు. కార్యక్రమంలో యూత్ హాస్టల్స్ అధ్యక్షుడు కటికిరెడ్డి వెంకటరత్నం, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.శ్రీరామచంద్రమూర్తి, డైరెక్టర్ కె. నాగేశ్వరరావు, తోట శ్రీరామ్మూర్తి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దొండ రైతుకు రాయితీ

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : దొండ పంటను పండించే రైతుకు ఎకరానికి లక్ష రూపాయలు రాయితీ కల్పిస్తున్నట్లు జిల్లా ఉద్యాన శాఖ అధికారి షాజ నాయక్ పేర్కొన్నారు. మండలంలోని అచ్యుతాపురం గ్రామంలో దొండపాదుల పందిర్లను శనివారం మండల ఉద్యాన శాఖ అధికారి దిరాజ్ లక్ష్మణ్ తో కలిసి ఆయన పరిశీలించారు. తీగ పందిర్ల ద్వారా పంటను పండించుకునే

రైతులకు పండు ఈగ నుంచి బయటపడే మార్గం కోసం ఫర్మన్ ట్రాప్స్‌ను వాడాలని పలు సూచనలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడిగా ఎంపీడీవో

విశాలాంధ్ర ఉంగుటూరు: కష్ట పడి కాకుండా ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు వస్తాయని ఉంగుటూరు ఎంపీ డీఓ గంజి రాజ్ మనోజ్ అన్నారు. శనివారం ఉంగు టూరు మండలం కాగుపాడు హైస్కూల్ సందర్శించి పదవ తరగతి

విద్యార్థులతో ముచ్చటించారు. బాగా కష్టపడి చదవాలని, అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని... విద్య నేర్పిన వ్యక్తి దేశానికి శక్తి అని బోధించారు... ఒక గంటపాటు పదవ తరగతి విద్యార్థులకు పాఠం బోధించి వారిలో స్ఫూర్తి నింపారు. వారితో పాటు ప్రధానో పాధ్యాయులు వెలిచర్ల శ్రీనివాస్, ఉపాధ్యాయులు గుదే శ్రీనివాస్, శీతాల సత్య నారాయణ, సురేష్ తదితరులు ఉన్నారు.

దివ్యాంగులకు క్రీడాసామగ్రి పంపిణీ

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : అన్నిదానాల కెల్లా అన్నదానం సేవా దానం ఎంతో గొప్పవని, అంధులు, దివ్యాంగు కార్తీక వన సమారాధన ఏర్పాటు చేసి వారికి పండ్లు దుప్పట్లు పంపిణీ చేయడం అభినందనీయమని సోమేశ్వరాలయం చైర్మన్ చింతలపాటి బంగార్రాజు, ఈవో డి. రామకృష్ణం రాజు అన్నారు. కార్తీక మాసాన్ని పురస్కరించు కుని శనివారం పంచారామక్షేత్రమైన శ్రీసోమేశ్వర జనార్దన

స్వామి దేవస్థానంలో పురోహితులు ఘంటసాల సోమేశ్వర శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, లక్ష బిల్వార్చన నిర్వహించారు. సోమేశ్వరశర్మ మాట్లాడుతూ ప్రతి ఏడాది కార్తీక మాసంలో శ్రీవేంకటేశ్వర బధిర పాఠశాల, రమణరాజు అంద పాఠశాల, వికలాంగుల విద్యార్థులకు స్వామివారి దర్శనం కల్పించి ఉచితంగా క్రీడా సామాగ్రి, దుప్పట్లు, పండ్లు, స్వీట్స్, బిస్కెట్స్, అన్నదానం చేయుస్తున్నామన్నారు. అనంతరం 350 మంది బధిర, అంద, వికలాంగ విద్యార్థులకు క్రీడా సామాగ్రి, పండ్లు, దుప్పట్లు, స్వీట్స్, పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు కందుకూరి సాంబాబు, చెరుకూరి రామకృష్ణ, కొమ్ము శ్రీనివాస్, వేలూరి హనుమ కిరణ్, అర్చకులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు

విశాలాంధ్ర - ఉంగుటూరు: గ్రామాలలో మెరుగైన విద్యుత్తు, లో వోల్టేజ్ సమస్య పరిష్కారం కోసం ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశామని ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. శనివారం ఉంగుటూరు మండలంలో గోపాల పురం, తిమ్మాయ పాలెం తల్లాపురం,

నారాయణ పురం, సీతారాంపురం, కొత్తగూడెం, ఉప్పాక పాడు, కాకర్లమూడి పొట్టిపాడు, కాగుపాడు గ్రామాలలో 11 కొత్త విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జీఆర్ మనోజ్,ఆయా గ్రామాల సర్పంచులు, విద్యుత్ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

నెట్‌బాల్ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర -లింగపాలెం: రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ధర్మాజీగూడెం క్రిసాలిస్ పాఠశాలలో అండర్-19 నెట్ బాల్ క్రీడా పోటీలు శనివారం ప్రారంభం అయ్యాయి. పోటీల ప్రారంభ కార్యక్రమంలో ఇంటర్ బోర్డ్ ఆర్జెడి శేఖర్ బాబు,ఆర్.ఐ.ఓ యోహాను, లింగపాలెం

మండల విద్యాశాఖ అధికారి రవీంద్ర పాల్గొన్నారు. దాదాపు 400 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొనేందుకు తరలివచ్చారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ పోటీలను ఏలూరు జిల్లాలోని ధర్మాజీగూడెంలో నిర్వహించడాన్ని ఈ ప్రాంత ప్రజలు అభినందిస్తు న్నారు. మూడు రోజులు పాటు జరిగే పోటీలకు ఎటువంటి అంతరాయం లేకుండా జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి జయరాజు, జిల్లా అసోసియేషన్ క్రీడల కార్యదర్శి విజయలక్ష్మి పర్యవేక్షణ చేస్తున్నారు. పోటీలను వ్యాయామ ఉపాధ్యాయులు కామేశ్వరరావు,ప్రకాష్ రెడ్డి, పద్మ, శ్యామల తదితరులు నిర్వహిస్తున్నారు.

గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-తణుకు: జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు స్థానిక బ్యాంక్ కాలనీలో ఉన్న పురుషుల శాఖ గ్రంథాలయంలో శుక్రవారం ప్రారంభించారు. టిడిపి నాయకురాలు వావిలాల సరళ దేవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గ్రంథాలయ వ్యవస్థాపకులు అయ్యంకి వెంకట రమణయ్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి వారోత్సవాల ప్రతిజ్ఞ చేశారు. బాలల దినోత్సవం పురస్కరించుకుని నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ వక్త డివిఎస్ వర్మ మాట్లాడుతూ బాలలు పుస్తక పఠనంపై ఆసక్తి పెంపొందించుకోవాలన్నారు. పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే విద్యార్థులకు మంచి పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వలి ఆంజనేయశర్మ ,సూరంపూడి కామేష్, సుబ్రహ్మణ్యం, కౌరు వెంకటేశ్వర్లు, లైబ్రేరియన్ గుత్తికొండ కృష్ణారావు, సంకు మనోరమ, చీకటి శ్రీనివాస్, వావిలాల పవన్ కుమార్, కె.వి ఆంజనేయులు, కె. శ్యామల బి. జ్యోతి ,జి. ప్రవంతి విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమాలు నిర్మించాలి

సీపీఐ రాష్ట్ర నాయకులు జగదీశ్వరరావు

విశాలాంధ్ర -భీమవరం: శాఖా నిర్మాణాలు చేసుకుంటూ పార్టీని, ప్రజా సంఘాలను బలోపేతం చేసుకుంటూ ప్రజా సమస్యలపై అలుపెరు గని ఉద్యమాలు నిర్మించాలని సీపీఐ రాష్ట్ర నాయకులు జగదీశ్వరరావు అన్నారు. ఒక ప్రయివేటు కార్యక్రమంలో పాల్గొనడానికి శనివారం భీమవరం విచ్చేసిన ఆయనను పట్టణ సిపిఐ కార్యదర్శి చెల్లబోయిన రంగారావు, ఎ.పి.రైతు సంఘం జిల్లా కార్యదర్శి వై.వి.ఆనంద్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భీమవరంలో పార్టీ నిర్మాణం, చేపట్టిన కార్యక్రమాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. స్థానిక సమస్యలపై ప్రజలతో మమేకమై వాటి పరిష్కారానికి అధికారులను కలిసి న్యాయం జరిగేలా చూడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సోమేశ్వరాలయం కమిటీ సభ్యులు పాలా పెదబాబు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-ద్వారకాతిరుమల: శాఖ గ్రంథాలయం ద్వారకా తిరుమలలో 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రెండవ రోజు శనివారం పుస్తక ప్రదర్శన నిర్వహిం చారు. ఈ కార్యక్రమాన్ని ద్వారకాతిరుమల మండల రెండవ విద్యాధికారి పి. వెంకటరావు ప్రారంభిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఖాళీ సమయంలో గ్రంథాలయాలను ఉపయోగించుకోవా లన్నారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు క్యారమ్స్ పోటీలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ద్వారకాతిరుమల సంస్కృత ఉన్నత పాఠశాలకు చెందిన జి. నీలవేణి, సి హెచ్.ప్రసాద్,కె. సుధాకర్ మాస్టర్,సెయింట్ జెవియర్ స్కూల్ మాస్టర్ బి. ఏసురత్నం,గురుకుల పాఠశాల టీచర్ బి. ప్రసన్నలత, గ్రంథాలయ అధికారి యన్.సి.హెచ్. రామకృష్ణ, పాఠకులు, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్చరీలో మాంటిసోరి విద్యార్థికి కాంస్య పతకం

విశాలాంధ్ర-తణుకు:స్టేట్ లెవెల్ అండర్ 17 ఆర్చరీ విభాగంలో స్థానిక మాంటిసోరి స్కూల్ అండ్ జూనియర్ కళాశాల విద్యార్థిని నిట్ట హంసిని కాంస్య పతకం సాధించిందని డైరెక్టర్ అనపర్తి ప్రకాశరావు తెలిపారు. పాడేరులో ఈనెల 7వ తేదీ నుంచి 9వ తేదీ వరకు నిర్వహించిన పోటీల్లో తమ విద్యార్థిని ప్రతిభ కనబరిచిందని అన్నారు. 2026 జనవరి 5 నుండి 11వ తేదీ వరకు రాంచీలో జరిగే నేషనల్ లెవెల్ ఆర్చరీ పోటీల్లో పాల్గొనడానికి అర్హత సాధించి స్కూలుకు గర్వకారణంగా నిలిచిందన్నారు. ప్రధానోపాధ్యాయిని లక్ష్మీ పాల్గొన్నారు.

రైతుల ఆర్థికాభివృద్ధికి సొసైటీలు దోహదం

విశాలాంధ్ర-టి నరసాపురం: రైతుల ఆర్థికాభివృద్ధికి సొసైటీలు దోహదపడతాయని టి నరసాపురం సొసైటీ చైర్ పర్సన్ జోనుబోయిన సోంబాబు అన్నారు. 72వ అఖిల భారత సహకార వారోత్సవాలను పురస్కరించుకుని స్థానిక సొసైటీ ఆవరణలో శనివారం ఆయన సహకార జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమమే సహకార సంఘాల ప్రధాన లక్ష్యమని అన్నారు. రైతులకు సొసైటీలు అనేక రకాల సేవలు అందిస్తున్నాయని వాటిని వినియోగించు కోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ పర్సన్లు ఉయ్యూరి నాగమణి, మోదుగు వెంకట రామారావు, నీటి సంఘం అధ్యక్షులు కె. మోహన్ కుమార్, అద్దంకి జగ్గారావు, పెద్దిన సత్యనారాయణ సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో ప్రజారోగ్యం మెరుగు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : పరిసరాల పరిశుభ్రతతోనే ప్రజారోగ్యం మెండుగా ఉంటుందని రాష్ట్ర టిడిపి ఆర్గనైజింగ్ కమిటీ సభ్యురాలు గంగిరెడ్ల మేఘలాదేవి పేర్కొన్నారు. పరింపూడి గ్రామపంచాయతీ సర్పంచ్ ముప్పిడి విజయ కుమారి ఆధ్వర్యంలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మేఘలాదేవి మాట్లాడుతూ మనిషి ఆరోగ్యం బాగుండాలంటే వ్యక్తిగత శు భ్రతతో పాటు మన చుట్టూ ఉన్న పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. విజయ కుమారి మాట్లాడుతూ చేతులను శుభ్రం చేసుకున్న తరువాత ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు. ఇళ్ల చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పలు సూచనలను ఆమె ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు, ఎంపీపీ పాఠశాల విద్యార్థులు, పాల్గొన్నారు.

అప్పుల ఊబిలో ఆక్వారైతులు

డిసెంబర్ 2న ఆక్వా రైతుల ధర్నా

విశాలాంధ్ర - పాలకొల్లు: వందల కోట్ల రూపాయలు విదేశీ మారకద్రవ్య ఆదాయం భారత దేశానికి రావడానికి కారణమైన ఆక్వా రైతులను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, కనీసం మేత తగ్గింపు ధరలను కూడా అమలు చేయించలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయని దీనికి నిరసనగా డిసెంబరు రెండో తేదీన రొయ్యల రైతులు అందరూ ఆందోళనకు దిగుతామని జై భారత్ క్షీర రామ ఆక్వా రైతు సంఘం అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు ప్రకటించారు. ఈ మేరకు పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గాంధీ భగవాన్ రాజు మాట్లాడుతూ ఒకవైపు రొయ్యల ధరలు పడిపోవడం, మరోవైపు మేత ధరలు తగ్గించకపోవడం, నాణ్యతలేని సీడ్ తదితర కారణాలవల్ల సుమారుగా 80 శాతం మంది రైతులు తీవ్రంగా నష్టపోయి అప్పుల ఊబిలో కూరుకుపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మేత ధరలపై కిలోకి కనీసం రూ.20 రూపాయలు యుద్ధ ప్రాతిపదికన తగ్గించాలని డిమాండ్ చేశారు. లేదంటే కార్యచరణ రూపొందించుకుని ఈనెల 27వ తేదీన ధర్నాకు దిగుతామని గాంధీ భగవాన్ రాజు హెచ్చరిం చారు. ఈ సమావేశంలో నీటి సంఘం అధ్యక్షులు పెన్మెత్స రాంబద్ర రాజు, ఇంటి శ్రీరాముడు, రామసూరి రాజు, బోనం వెంకట నరసయ్య, మేడిది జాన్ డేవిడ్ రాజు, దాట్ల సోంబాబు, బిహెచ్ శ్రీనివాస రాజు, తదితరులు పాల్గొన్నారు.

సూర్యనారాయణమూర్తి చిరస్మరణీయుడు

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: సమాజ సేవకునిగా, జర్నలిస్టుగా ప్రజల అభిమానాన్ని పొందిన కీ.శే. యద్దనపూడి సూర్యనారాయణమూర్తి చిరస్మరణీయుడని తాడేపల్లిగూడెం ప్రథమ శ్రేణి గ్రంథాలయ అధికారి వి. శ్రీనివాసరావు అన్నారు. శనివారం స్థానిక శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సీనియర్ జర్నలిస్ట్ కీ.శే. యద్దనపూడి సూర్యనారాయణమూర్తి 97వ జయంతి సందర్భంగా ప్రముఖ సీనియర్ సిటీ కేబుల్ వీడియో గ్రాఫర్ సీరి రాజు ,పెంటపాడు సాక్షి విలేఖరి, సీనియర్ జర్నలిస్ట్ కే. శ్రీనివాసులకు పురస్కార సన్మానం చేశారు.ముందుగా తాలూకా ఆఫీస్ సెంటర్లో యద్దనపూడి సూర్యనారాయణ మూర్తి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వక్తలు మాట్లాడుతూ సూర్యనారాయణ మూర్తి సమాజానికి చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఆయన స్ఫూర్తిగా మనందరం క్రమశిక్షణతో సమాజ సేవకు పున రంకితం కావాలని అన్నారు . సీనియర్ జర్నలిస్ట్ యద్దనపూడి సుబ్బారావు మాట్లాడుతూ తన తండ్రి ఆశయాలకు అనుగుణంగా తమ కుటుంబ సభ్యులందరూ కృషి చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో సీనియర్ జర్నలిస్ట్ గంగాధర్ రెడ్డి , ఏపీయు డబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యడ్లపల్లి మురళి, సీనియర్ జర్నలిస్ట్ చిక్కాల రామకృష్ణ , ఏపీయుడబ్ల్యూజే కార్యదర్శి గజపతి ప్రసాద్, సీనియర్ విలేకరి రామరాజు, మోషే బాబు, ఆర్టీసీ జనార్ధన్ రావు, యద్దనపూడి కుటుంబ సభ్యులు, గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు, పాఠకులు పాల్గొన్నారు.

జాతీయ క్రీడల్లో రాణించాలి

జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్

విశాలాంధ్ర -భీమవరం: విద్యార్థులు చదువుతోపాటు, క్రీడల్లో కూడా రాణించి ప్రతిభ చాటాలని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం జెసిని స్కూల్ గేమ్స్ అండర్ -14, 17 ఆర్చరీలో బంగారు, వెండి పతకాలను సాధించిన క్రీడాకారులు కలిశారు. ఈ సందర్భంగా జెసి క్రీడాకారులను అభినందిస్తూ, రానున్న రోజుల్లో జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ సత్తా చాటాలన్నారు. విద్యార్థులు చదువుతోపాటు, క్రీడలకు కూడా కొంత సమయాన్ని కేటాయించాలని అన్నారు. క్రీడల్లో రాణిస్తే మానసిక, శారీరక ఆరోగ్యం పెంపొందించుకోవచ్చని, చదువులో కూడా చురుగ్గా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో క్రీడాకారులు ఎం.సుహాస్, ఎం.సూర్య హంసిని, వి.స్ఫూర్తి, హంసిని, సుహాస్, కనిష్క్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి నూతక్కి మోహన్‌దాస్, డీఈవో ఇ.నారాయణ, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ కోచ్ జయలక్ష్మి, ఇ.సాహితి, కమల కిషోర్, క్రీడాకారుల తల్లిదండ్రులు, తదితరులు ఉన్నారు.

పరిశుభ్రత జీవితంలో భాగం కావాలి

విశాలాంధ్ర-ఏలూరు:స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో పారిశుధ్య కార్యక్రమాన్ని అధికారులు, సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయం ఆవరణ, పరిసరాలలో ఉన్న చెత్తను తొలగించారు. కార్యాలయను పరిశుభ్రం చేశారు.ఈ సందర్భంగా సమాచారశాఖ డీఈ సురేంద్రనాథ్ మాట్లాడుతూ వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి జీవితంలో ఒక భాగం కావాలన్నారు. అప్పుడే వ్యాధులు దరిచేరవన్నారు. అదనపు పౌర సంబంధాల అధికారి సిహెచ్. దుర్గాప్రసాద్, ఏవీసూపర్వైజర్ సిహెచ్. శ్రీనివాస్ నెహ్రూ, సిబ్బంది సౌరి ప్రసాద్, మల్లిబాబు, బాబురావు, సాగర్, గంగాధర్, రత్నం, శారద, రేష్మ, సంధ్య, ప్రభృతులు పాల్గొన్నారు.

కోట్లాది ఉపాధి నిధులతో రహదారుల అభివృద్ధి

విశాలాంధ్ర- ఉంగుటూరు: ఉపాధి హామీ నిధుల ద్వారానే గ్రామాల్లో రహదారులు అభివృద్ధి చెందుతున్నాయని ఉంగుటూరు ఎమ్మెల్యే ధర్మరాజు అన్నారు. శనివారం ఉంగుటూరు మండలం తల్లాపురం గ్రామంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా 2026-27 ఆర్థిక సంవత్సరంలో చేపట్టాల్సిన ఉపాధి హామీ పనులపై గ్రామ సభ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వ హయాంలో జరగని అభివృద్ధి పనులు ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో జరిగిందన్నారు. గ్రామ సభ ద్వారానే ఉపాధి హామీ పనులు గుర్తించి పనులు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మనోజ్, ఏపీవో వెంకటరమణ, సర్పంచ్ పసుపులేటి నరసింహారావు, చేబ్రోలు మాజీ సర్పంచి రాంధే రాజారావు పలువురు పాల్గొన్నారు.

బీసీల అభివృద్ధికి కృషి చేస్తా

టీడీపీ నగర బీసీ సెల్ అధ్యక్షులు మనోహర్

విశాలాంధ్ర -ఏలూరు: వెనుకబడిన తరగతుల అభివృద్ధికి, సంక్షేమానికి కృషి చేస్తానని టీడీపీ బీసీ సెల్ నగర అధ్యక్షులు తంగేటి మనోహర్ పేర్కొన్నారు. టీడీపీ బీసీ సెల్ నగర అధ్యక్షులుగా తంగేటి మనోహర్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మనోహర్ మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటినుండి నేటి వరకు బీసీలు వెన్నెముఖగా ఉన్నారని తెలిపారు. అన్ని సామాజిక వర్గాలను కలుపుకొని బీసీల ఐక్యత, అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజలందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. తనకు తోడుగా ఉన్న కార్యకర్తలకు అండగా ఉంటానన్నారు.తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పజెప్పిన స్థానిక శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి)కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

దేవరపల్లిలో స్వచ్ఛాంధ్రా - స్వర్ణాంధ్రా

విశాలాంధ్ర - దేవరపల్లి : దేవరపల్లి సొసైటీ వద్ద 3. వ శనివారం స్వచ్ఛ ఆంధ్రా స్వర్ణ ఆంధ్రా కార్యక్రమం సహకార వారోత్సవాలు రెండవ రోజు భాగంగా సీఈఓ శ్రీనివాస్ శర్మ, సహకార పతాక ఆవిష్కరణ చేశారు. సంఘ సిబ్బంది, సభ్యుల చేత స్వచ్ఛ ఆంధ్రా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో సొసైటీ సీఈఓ శ్రీనివాస్ శర్మ, సిబ్బంది , రమేశ్, మణికంఠ, జగదీష్, కవల రమేష్, జ్యేష్ట సుబ్బారావు, జి.పోలయ్య, పి.గణేశ్వరరావు, పి.వెంకట్రావు,మొదలగు వారు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర - దేవరపల్లి : 58 జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా దేవర పల్లి శాఖ గ్రంథాలయంలో శనివారం దేవర పల్లి భాష్యం స్కూల, హర్షవర్ధన స్కూల్ సత్య సాయి స్కూల్ దేవరపల్లి శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులకు చదరంగం పోటీలు నిర్వహిం చారు. ఈ పోటీలలో 80మంది విద్యార్థులు పాల్గొన్నట్లు గ్రంథాలయ అధికారి సత్యనారా యణ తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణయితులగా డి రాజు ఎన్ మనీ మూర్తి ఆర్ జగదీష్ బి శ్యాం చిరంజీవి ఎం లక్ష్మణ్ హాజరయ్యారు నట్లు అయన తెలిపారు విజేతలోకి ఈ నెల 20వ తేదీ ముగింపు సందర్భంగా బహుమతులు గోపాలపురం నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు చేతుల మీద అందించడం జరుగుతుందని గ్రంథాలయం అధికారిసత్యనారాయణ తెలిపారు

జాతీయ సేవా పథకం సేవలు అభినందనీయం

విశాలాంధ్ర - రాజానగరం : జాతీయ సేవా పథకం నేతృత్వంలో స్వచ్ఛందంగా అందిస్తున్న సేవలు అభి నందనీయమని టీడీపీ సోషల్ మీడియా కన్వీనర్ సోడసాని త్రిమూర్తులు అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం లోని జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో మండలంలోని చక్ర ద్వార బంధం గ్రామంలో ఏడు రోజుల పాటు జరగనున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరానికి శనివారం విచ్చేసిన ఆయన మాట్లాడుతూ తమ గ్రామంలో ఇటు వంటి సేవ కార్యక్రమాలు చేపడ్డటం సంతోషమన్నారు. జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎం.గోపాల కృష్ణ మాట్లాడుతూ చక్రద్వారబంధం గ్రామంలో రాష్ట్ర ఎన్ఎస్ఎస్ అధికారి ఆచార్య ఎం.సుధాకర్,ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి.వెంకటేశ్వరరావు పర్యవేక్షణలోవారం రోజుల పాటు వివిధ సేవలు తమ శిబిరం ద్వారా నిర్వహిస్తామన్నారు.దీనిలో భాగంగా కంటి పరీక్షలు, వైద్య పరీక్షలు, పర్యావరణ పరిరక్షణ పై అవగాహన, పర్యావరణ పరిశుభ్రత,ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం వంటి వివిధ కార్యక్రమాలు జరుగుతాయని, సహకరించిన ఆదికవి నన్నయ విశ్వవిద్యాల యం ఉపకులపతి ఆచార్య సత్తుపాటి ప్రసన్నశ్రీ, రిజిస్ట్రార్ ఆచార్య కె వి స్వామికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

లైసెన్సు మార్పునకు అవకాశం ఇవ్వాలి

విశాలాంధ్ర - సీతానగరం : పొగాకు క్వింటాలు పెంచడంతో పాటు లెసైన్సు మార్పుకు అవకాశం ఇవ్వాలని సీతానగరం మండలం పొగాకు రైతులు రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరికి వినతి పత్రం సమర్పిం చారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ 2024-2025 సంవత్సర మునకు 35 క్వింటాలుకు పొగాకు అమ్మకమునకు అనుమతి ఇచ్చారు. గుంటూరు పరిధిలో గల మిగతా ప్లాట్ఫారం వారు అందరూ పరిమితికి మించి పొగాకు పండించుకున్నారు. కానీ తొర్రేడు టుబాకో బోర్డు పరిధిలోగల రైతులు క్రమశిక్షణతో పరిమితులకు లోబడి పొగాకు పండించి . అయినా 2025-2026కు ఒక్కొక్క బ్యారెన్కు 21 క్వింటాలకు మాత్రమే అనుమతి ఇవ్వడం జరిగింది. టొబాకో బోర్డు కామర్స్ అండ్ ట్రేడర్సు రూల్సును అనుసరించి మిగతా ప్లాట్ ఫారంవలె 6 శాతం చప్పున లెక్కించినా మాకు న్యాయ ప్రకారం 29 క్వింటాళ్ల వరకు బోర్డువారు అనుమతి ఇవ్వాలి అని అన్నారు. అలాగే తేలికపాటి నేలలుగల రైతులకు నేరుగా దేవరపల్లి ప్లాట్ఫారమ్ క్రమ సంఖ్య 17 పై ఎన్ బి ఎస్ లైసెన్సును ఎన్ ఎల్ ఎస్ లైసెన్సుగా మార్చుకొనుటకు అవకాశం కల్పించాలని కోరడం జరిగింది అని అన్నారు. దీనిపై ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరికి సానుకూలంగా స్పందించి టొబాకో బోర్డు అధికారులతో ఈ విషయాల పై సాధ్య అసాధ్యాలపై చర్చిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంద్రు కాశి విశ్వనాథ, ఓబుల్ నేని కృష్ణ చైతన్య, తొర్రిగెడ్డ చైర్మెన్ వేగి శ్రీనివాస్, పెందుర్తి విజయ భాస్కర్, గెడ్డం రామారావు, పాలిచర్ల రామారావు, పాలిచర్ల శ్రీధర్ తదితర రైతులు పాల్గొన్నారు.

కన్నుల పండుగ గోదావరి మహా హారతి

- ఆధ్యాత్మిక వెల్లువతో నిండిన కొవ్వూరు గోష్పాద క్షేత్రం
- గోవింద నామస్మరణతో మార్మోగిన వైనం

విశాలాంధ్ర - కొవ్వూరు : శివ కేశవులకు కార్తీక మాసం ఎంతో ప్రీతికరమైనది. ఈ కాలంలో భగవన్నామ స్మరణచేస్తే సమస్త పాపాలు నశించి అపార పుణ్యఫలం దక్కుతుందని పురాణ వచనం. దీనికి తోడు గౌతమ మహర్షి తపస్సును ఆచరించి ఆ తర్వాత జరిగిన ఘటన నేపద్యంలో గోహత్య మహాపా తకం సంభవించి దాని నుంచి బయటపడడానికి శివు డిని మెప్పించి ఆయన తలపై గంగమ్మను గోదా వరిగా మార్చి కొవ్వూరు గోష్పాద క్షేత్రానికి తీసు కొచ్చిన మహానుభావుడు గౌతమ మహాముని. ఇం తటి చరిత్ర, ప్రాశస్త్యం కలిగిన కొవ్వూరు గోష్పాద క్షేత్రంలో గోదావరి తీరంలో కలియుగ దైవమైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఉత్సవమూర్తుల రూపంలో తిరుమల నుంచి తీసు కొచ్చి గోదావరిలో ప్రత్యేక పూజలు అనంతరం గోదా వరి మాతకు కృతజ్ఞతగా మహా హారతి ఇవ్వడం విశేషంగా పేర్కొనవచ్చు. ఈ కార్యక్రమం చూసే వారి కన్నుల అదృష్టంగా, చూడని వారి కన్నుల దురదృ ష్టంగా జరిగిందనడానికి అతిశయోక్తి లేదు. వివరా లకు వెళితే.. తిరుమల తిరుపతి దాస సాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ప్రతి ఏటా కార్తీకమాసంలో ఈ కార్యక్రమాన్ని కొవ్వూరులో నిర్వహిస్తున్నారు. గత 15 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఈ క్రతువుకు దాస సాహిత్య ప్రాజెక్టు నిర్వాహకులు ఆనంద తీర్థా చార్యుల ఆధ్వర్యంలో జరిగింది. గోదావరిలో ప్రత్యేక పంటును ఏర్పాటు చేసి దానిపై ఉత్సవ మూర్తుల విగ్రహాలను ఉంచి సుందరంగా అలంకరించి వేద మంత్రాల గోషలో దీప కాంతుల వెలుగులో కన్నుల పండువుగా నిర్వహించి గోదావరికి మహా హారతి సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు సతీమణితో హాజరు కాగా జిల్లా జాయింట్ కలెక్టర్ మేఘాస్వరూప్, ఆర్డీవో రాణి సుస్మిత, మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి, మున్సిపల్ కమిషనర్ ఈ వెంకటేశ్వర్లు, అవంతి సంస్థల చైర్మన్ అల్లూరి ఇంద్ర కుమార్, మున్సిపల్ మాజీ చైర్మన్ సూరపనేని చిన్ని, అర్బన్ బ్యాంకు అధ్యక్షులు మద్దిపట్ల శివరామకృష్ణ, బిజెపి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరిమి రాధాకృష్ణ వంటి రాజకీయ ప్రము ఖులు అధికారులు, అనధికారులు, భక్తులు వేలాదిగా స్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

కార్మికుల సంక్షేమాన్ని మెరుగుపరిచేందుకు కృషి

-ఏపీ లేబర్ వెల్ఫేర్ బోర్డు డైరెక్టర్ గా అరవరాజు

- పలువురు అభినందనలు

విశాలాంధ్ర - రాజానగరం : ఏపీ లేబర్ వెల్ఫేర్ బోర్డు డైరెక్టర్గా రాజానగరం గ్రామానికి చెందిన సీని యర్ టీడీపీ నాయకులు నీలపాల 'అరవ రాజు'ను నియమిస్తూ ఏపీ ప్రభుత్వం ఇటీవలే ఉత్తర్వులు జారీ చేసిన విషయం పాఠకు లకు విదితమే. దీంతో ఎన్డిఏ కూటమి నాయకులు కార్య కర్తలు హర్షం వ్యక్తం చేశారు.దీనిలో భాగంగా ఎమ్మెల్యే బత్తుల బల రామ కృష్ణ ,రుడా ఛైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి, ఎన్డిఏ కూటమి ముఖ్య నేతలు,పలువురు శుభాకాం క్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ లేబర్ వెల్ఫేర్ బోర్డు డైరెక్టర్ నీలపాల అరవరాజు విశాలాంధ్రతో శనివారం చరవణిలో మాట్లాడుతూ అసంఘటిత రంగంలోని కార్మికుల జీవన పరిస్థితులను, స్థితిగ తులను మెరుగుప రచడమే తమ లక్ష్యమన్నారు. కార్మికులకు వివిధ రకాల సహాయం అందించడం, సంక్షేమ పథకాలను పర్యవేక్షించడం, నేరుగా వారికి అందించడం వంటి అంశాలపై దృష్టి సారిస్తామన్నారు. తనకు తాజాగా ఉన్నత పదవి రావ డానికి సహకరించిన రుడా ఛైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి, ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ, ఎంపీ దగ్గు బాటి పురంధే శ్వరి లకు కృతజ్ఞతలు చెప్పారు. అం దుకు సహకరిం చిన ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ లకు ధన్యవాదాలు తెలిపారు. దీనిలో భాగంగా ఏపీ కాపు వెల్ఫేర్, డెవలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గంగి శెట్టి చంటిబాబు,తెలుగు యువత జిల్లా అధ్య క్షులుబాబు రాయుడు,మార్కెట్ యార్డు ఛైర్మన్ తనకాల నాగేశ్వ రావు, ముఖ్య నేతలు చిట్టిప్రోళ్ళ పద్దరాజు,కొల్లం రత్నం, బచ్చు ప్రసాద్, పార్లమెంటు జెనరల్ సెక్రటరీ డాక్టర్ రాజేష్, దాసరి శ్రీనివాస్, రాపాక మోసే, సైతని రాంబాబు శు భాకాంక్షలు తెలిపారు.

బోర్డు అనుమతి మేరకే పొగాకు ఉత్పత్తి చేయాలి

విశాలాంధ్ర-దేవరపల్లి: రైతులు పొగాకు బోర్డు అనుమతించిన మేరకే పొగాకు ఉత్పత్తి చేయాలని పొగాకు బోర్డు చైర్మన్ సిహెచ్ యశ్వంత్ కుమార్ పేర్కొన్నారు. దేవరపల్లి పొగాకు వేలం కేంద్రంలో రైతుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సంవత్సరం పొగాకు రేట్లు కొంత ఆశాజనకంగా ఉన్న గత రెండు సంవత్సరాల నుండి పోల్చితే అంత సంతృప్తికరంగా లేదని ఆయన తెలిపారు. పొగాకు ఉత్పత్తి విషయంలో రైతులు పొగాకు బోర్డు నియమ నిబంధనలను పాటించాలని ఆయన పేర్కొ న్నారు. రైతులు పొగాకు అమకంలో కూడా జాగ్రత్తగా ఉండాలని రేట్లు హెచ్చుతగ్గుల విషయం లో రైతులు కీలకంగా వ్యవహరించాలని ఆయన అన్నారు. ఎంఎల్ఏ ఏరియాలో దేవరపల్లి గోపాల పురం పొగాకు వేలం కేంద్రాలలో పొగా కు అమ్మకాలు ముగిశాయని జంగా రెడ్డిగూడెం కొయ్యల గూడెంలో మూడు వేలం కేంద్రా లలో పొగాకు అమ్మకాలు ఈ నెల ఆఖరి వరకు కొన సాగు తా యని, మిగిలిన మూడు మిలియన్ కిలో లు ఈ సంవత్సరం ఆంధ్రప్రదేశ్లో 16 వేలం కేంద్రా లలో 167 మిలియన్ కిలోలు ఉత్పత్తి అంచనా వేయగా 240 మిలియన్ కిలోలు ఉత్పత్తి అయిం దని తెలిపారు. ఇంకా ఆంధ్రప్రదేశ్లో వేలం ప్రక్రియ కొనసాగుతోందని ఆయన తెలిపారు. ఈ సంవత్సరం ఎన్ ఎల్ ఎస్ ఎన్.బి.ఎస్ కలిపి 49.7 మిలియన్ కిలోలు పొగాకు ఉత్పత్తికి అనుమతి ఇవ్వటం జరి గిందని చైర్మన్ యశ్వంత్ కుమార్ తెలిపారు. ఎన్ వి ఎస్ రైతులు అడిగిన ప్రశ్నలకు చైర్మన్ యశ్వంత్ కుమార్ మాట్లాడుతూ మూడు సంవత్సరాల క్రితం ఎన్బిఎస్ పొగాకుకు 1మిలియన్ కిలోలు మాత్రమే అనుమతి ఉందని తాము కృషితో3 మిలి యన్ కిలోలుకు పెంచినట్టు తెలిపారు. ఏది ఏమైనా ఎన్బి ఎస్ రైతుల ప్రయోజనాలను పొగాకు బోర్డు కాపా డుతుందని చైర్మన్ యశ్వంత్ కుమార్ వెల్లడించారు ఈ సందర్భంగా పల్లంట్ల దేవరపల్లి గ్రామాలలో గల పొగాకు నారుమళ్లను చైర్మన్ యశ్వంత్ కుమార్ రాజమహేంద్రవరం పొగాకు బోర్డు రీజనల్ మేనేజర్ జి ఎల్ కే ప్రసాద్ దేవరపల్లి పొగాకు వేలం కేంద్రం నిర్వహణ అధికారి హేమ స్మిత రైతులు పరిశీలించాడు రైతులు నాణ్యమైన నారుని ఎంపిక చేసుకుని నాట్లు వేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో రాజమహేంద్ర వరం పొగాకు బోర్డు రీజనల్ మేనేజర్ జిఎల్ కె ప్రసాద్ దేవరపల్లి పొగాకు వేలం కేంద్రం నిర్వహణ అధికారి హేమ స్మిత రైతు సంఘం నేతలు కరు టూరి శ్రీనివాస్ కాట్రు సత్యనారాయణ దుద్దుపూడి హరిబాబు నరహరిశెట్టి రాజేంద్ర బాబు సింహాద్రి ధర్మావతారం కాట్రగడ్డ సత్యనారాయణ ఎన్.బి. ఎస్ రైతు సంఘం నేత రాజు కాట్రగడ్డ సత్య నారాయణ దేవరపల్లి పొగాకు వేలం కేంద్రం పరిధిలోని రైతులు పాల్గొన్నారు ఈ సందర్భంగా దేవరపల్లి పొగాకు వేలం కేంద్రంలో వేలం ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించిన రీజనల్ మేనేజర్ జిఎల్కే ప్రసాదును వేలం నిర్ణాధికారి హేమ స్మిత ను చైర్మన్ యశ్వంత్ కుమార్ రైతులు ఘనంగా సత్కరించారు దేవరపల్లి పొగాకు వేలం కేంద్రాన్ని సందర్శించి పొగాకు నారుమళ్లను పరిశీలించిన పొగాకు బోర్డు చైర్మన్ సిహెచ్ యస్వంత్ కుమార్ను రైతులు ఘనంగా సత్కరించారు

తహశీల్దారుగా కృష్ణారావు బాధ్యతలు

విశాలాంధ్ర - నల్లజర్ల : సుమారు సంవత్సరం కాలం పాటు డిప్టేషన్ పై సీఆర్డీ ఏలో పనిచేసిన గత నల్లజర్ల తాసిల్దార్ పీ కృష్ణారావు తిరిగి నల్లజర్ల తహశీల్దారుగా బాధ్యతలు తీసుకున్నారు. దాదాపు సంవత్స రం కాలం పాటు నల్లజర్ల తహశీల్దారు కార్యా లయంలో ఇంచార్జ్లపై కార్యాలయ నిర్వహణ జరిగింది. ఈ సందర్భంగా గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం కార్యాలయ సిబ్బంది ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సంఘం అధ్యక్షులు సామ్యూల్ విఆర్ఓ. ఆర్. లక్ష్మణమూర్తి. టి. సురేష్. కె. అరుణ జ్యోతి. మాధవి పాల్గొన్నారు.

అన్నదేవరపేట ఉత్సవాల్లో పోలీస్ బందో బస్తు

విశాలాంధ్ర - తాళ్లపూడి : నిబంధనలు పాటిస్తూ, గ్రామ దేవతల ఉత్సవాలు సక్ర మంగా జరిగేలా కమిటీలు భాద్యత తీసు కోవాలని, అటువంటప్పుడే ఎటువంటి వివా దాలు ఉండవని ఆడిషనల్ ఎస్పీ సుబ్బరాజు అల్లూరి అన్నారు. మండలం లోని అన్నదేవం పేట గ్రామంలో ప్రారంభమైన గ్రామ దేవత బంగారు పాపమ్మ తల్లి ఉత్సవాలను పరిశీలిం చి కమిటీతో ఏర్పాట్లు గురించి ఆయన చర్చించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో అన్నదే వర పేట ఉత్సవాలు లో ఎటువంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ నిఘా ఉంచామని తెలిపారు. కొవ్వూరు డి.ఎస్పీ దేవకుమార్, సిఐ విజయ బాబు, తాళ్లపూడి ఎస్సై రామకృష్ణ, ట్రైనీ ఎస్సై ఆదిత్య శ్రీనివాస్ సిబ్బంది ఉత్సవాల పర్యవేక్షించారు.

ఓడలరేవు సహకార సంఘాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తా

విశాలాంధ్ర - అల్లవరం : ఓడలరేవు సహకార సంఘం స్థలదాత పులుసు నారాయణమూర్తి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సహకార సంఘం చైర్మన్ లింగం చిన్ని మాట్లాడుతూ సంఘాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానని బెండమూర్లంక, ఓడలరేవు రైతులకు అందుబాటులో ఎరువులు ఉండేలాగా కృషి చేస్తామని తెలిపారు. ఓడలరేవు మాజీ గ్రామ సర్పంచ్ టిడిపి నాయకులు కొల్లు బాబ్జి మాట్లాడుతూ ఓడలరేవు నరసింహ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 1939లో ఏర్పాటు చేశారని, ఆనాటి నుండి ఈనాటి వరకు రైతులకు సహకార సంఘం ద్వారా

వ్యవసాయ రుణాలు ఇస్తున్నారని అన్నారు. మల్లాడి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ విశాఖపట్నం మాజీ మేయర్ పులుసు జనార్దన్ రావు ఆధ్వర్యంలో పులుసు నారాయణమూర్తి విగ్రహాన్ని ఓడలరేవు సహకార సంఘం ప్రాంగణంలో ఏర్పాటు చేశామని ప్రతి సంవత్సరం నవంబర్ 15వ తేదీన నారాయణమూర్తి జయంతి వేడుకలు జరుపుకోవాలని అన్నారు, ఓడలరేవు పంచాయతీ 1968లో ఏర్పడిందని 15 సంవత్సరాలు ఏకగ్రీవంగా నారాయణమూర్తి సర్పంచ్‌గా ఉన్నారని గ్రామంలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఓడలరేవు సహకార సంఘం ఇన్చార్జి సీఈవో కొమ్మూరి సత్తిబాబు, డైరెక్టర్ ఈలి గోపాలస్వామి, కోలా బాబులుతో పాటు సహకార సంఘం సిబ్బంది, పలువురు నాయకులు పాల్గొన్నారు.

చలో కలెక్టరేట్ జయప్రదం చేయండి

విశాలాంధ్ర - గండేపల్లి : భవన నిర్మాణ కార్మికులు సమావేశం స్థానిక గండేపల్లి భవన నిర్మాణ కార్మికుల కార్యాలయంలో జరిగింది. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరణ చేయాలని నవంబర్ 20న జరిగే చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏపీ బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూని యన్ జిల్లా కార్యదర్శి రొంగల ఈశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో భవన నిర్మాణ కార్మికులకు తీరని అన్యాయం జరిగిందని, కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే సంక్షేమ బోర్డు పథకాలు పునరుద్ధరిస్తామని మేనిఫెస్టోలో పెట్టడం జరిగిందని ప్రభుత్వం వచ్చి సంవత్సరం ఆరు నెలలు పూర్తవు తున్న సంక్షేమ బోర్డు పథకాలు ఊసే లేదని, పలుసార్లు మంత్రులను కలిసిన ఎటువంటి స్పందన లేదని ఈ సందర్భంగా అన్నారు. తక్షణమే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పెండింగ్ క్లైములు విడుదల చేసి, సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని కోరుతూ జరిగే రాష్ట్రవ్యాప్త పిలుపు లో భాగంగా కలెక్టరేట్ వద్ద ధర్నాకు జిల్లాలో ఉన్న భవన నిర్మాణ కార్మి కులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ జిల్లా కమిటీ సభ్యుడు వై శ్రీనివాస్ రెడ్డి, ఎన్ మహేష్, వై శ్రీను, పి తాతారావు, కె స్వామి, ఎన్ ధర్మయ్య, అప్పారావు, కె ప్రసాద్, అప్పలకొండ పాల్గొన్నారు.

అసిస్టెంట్ ప్రొఫెసర్ పోతురాజుకు డాక్టరేట్

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరం పాలెం ఆదిత్య యూనివర్సిటీ ఇసిఇ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న "సిహెచ్ పోతురాజు "ఎన్ఐటి సిల్చార్ అస్సాం నుండి డాక్టరేట్ సాధించినట్లు ఆదిత్య యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొఫెసర్ డా రబుల్ హుస్సేన్ లష్కర్ నేతృత్వంలోని "సిహెచ్ పోతురాజు "సమర్పించిన "థీసిస్ శీర్షిక : "డెవలప్మెంట్ ఆఫ్ డీప్ లెర్నింగ్ బేస్డ్ బ్రెయిన్ స్ట్రోక్ అబ్నార్మాలిటీ సెగ్మెంటేషన్ మెథడ్స్ ఇన్ న్యూరోఇమేజింగ్ మోడలిటీస్" అనే అంశంపై డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పొందారని తెలిపారు. "డా "సిహెచ్ పోతురాజు "భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆదిత్య అధినేత, యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ ఎన్ శేషారెడ్డి, శుభాకాంక్షలు తెలిపారు. డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎం శ్రీనివాస రెడ్డి, వైస్ ఛాన్సలర్ ప్రో ఎంబి శ్రీనివాస్, ప్రో వైస్ ఛాన్సలర్ డా ఎస్ రమాశ్రీ, డాక్టర్ ఆదిరెడ్డి రమేష్, డా రవి తంగజన్, రిజిస్ట్రార్ డా జి సురేష్, విభాగాధిపతి డా జి శ్రీదేవి మరియు వివిధ విభాగాల విభాగాధిపతులు ఉపాధ్యాయ సిబ్బంది "డా సిహెచ్ పోతురాజు"కు అభినందనలు తెలిపారు.

మౌలిక వసతులు మెరుగుపరిచే ఆలోచన

విశాలాంధ్ర - పెదపూడి : మౌలిక వసతులు కల్పించాలి తద్వారా పౌర సేవలు మెరుగుపరచాలనే ఆలోచనతో ప్రభుత్వం ముందుకెళ్లతుందని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం రూ.50 లక్షల వ్యయంతో నిర్మించనున్న పెదపూడి మండల పరిషత్ కార్యాలయం నూతన భవనానికి ఎమ్మెల్యే నల్లమిల్లి రామ కృష్ణారెడ్డి, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా భావించి సుపరిపాలన అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సూర్యకుమారి, రావాడ నాగు, కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కరపలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర

విశాలాంధ్ర - కరప : కరపలో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం గ్రామ పంచాయతీలో డిప్యూటీ ఎంపీడీవో సలాది వెంకట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కమ్యూనిటీ హెల్త్ కోసం ప్రజలకు అవగాహన కల్పించారు. కరప ప్రధాన కూడలిలో అంగన్వాడి వర్కర్స్, హెల్త్ సిబ్బంది, పంచాయతీ వర్కర్ స్ సచివాలయ సిబ్బంది, మానవ హారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యు నిర్మలాదేవి, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్వో కార్యాలయ నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర - పెదపూడి : నియోజకవర్గంలోని గ్రామాలాభివృద్ధికి నిరం తరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే నల్లమిల్లి రామ కృష్ణారెడ్డి అన్నారు. మండలకేంద్రమైన పెద పూడి గ్రామంలో నూతనంగా రూ.50 లక్షలతో నిర్మించే మండల రెవెన్యూ కార్యాల యానికి ఎమ్మెల్యే నల్లమిల్లి, రుడా చైర్మన్ బొడ్డు అనంత వెంకటరమణ చౌదరి శంకుస్థాపన చేశారు. ముందుగా భూమి పూజ చేశారు. పూజల్లో గండ్రేడు వీఆర్వో ఏడుకొండలు చిల కమ్మ దంపతులు పూజల్లో కూర్చున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, తదితర మొదలగు మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ పాణింగపల్లి వెంకట సీతాపతిరావు, అనపర్తి ఏఎంసీ చైర్మన్ జుత్తుగ సూర్యకుమారి, కాకినాడ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ రావాడ నాగు, సీహెచ్ సీడీసీ ప్రతినిధి ఆరుమిల్లి అమ్మన్న చౌదరి, పెద్దాడ సాగునీటి సంఘం డీసీ చైర్మన్ సానా శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

ఏపీఎన్జీజీఓ అధ్యక్షులుగా డిప్యూటీ ఎంపీడీఓ

విశాలాంధ్ర - ఏలేశ్వరం : ఏలేశ్వరం యూనిట్ ఏపియన్జిఓ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ఏలేశ్వరం ఎంపిడిఓ కార్యాలయంలో శనివారం ఎన్నికల అధికారి శ్రీకృష్ణ ఆధ్వ ర్యంలో నిర్వహించారు. ఒకొక్క పదవికి ఒకొక్క నామినేషన్ దాఖలు కావడంతో కార్యవర్గం ఏక గ్రీవమయింది. ఏలేశ్వరం తాలూకా యూనిట్ అధ్యక్షులుగా మండల పరిషత్ డిప్యూటీ ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న ఎంవి రామరాజు వర్మ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. అసోసియేట్ అధ్యక్షులుగా స్థానిక వీఆర్వో అవసరాల తిరుమలరావు (కిషోర్) ఎన్ని కయ్యారు. ఉపా ధ్యక్షులుగా 1. ఎస్ శేషు రాజు (సీనియర్ అసి స్టెంట్ నగర పంచాయతీ), 2. బి శ్రీహరి యాదవ్ (సీనియర్ అసిస్టెంట్ ఇరిగేషన్), 3. ఎస్ పొన్నాలు (రెవిన్యూ ఇన్స్పెక్టర్ తహసిల్దార్ కార్యాలయం) ఎన్నిక కాబడ్డారు. కార్యదర్శిగా సిహెచ్ కిరణ్ కుమార్(సీనియర్ అసిస్టెంట్ ఎంపిడిఓ) సహాయ కార్యదర్శులుగా 1. బీజీకే బాలాజీ (సీనియర్ అసిస్టెంట్ ఇరిగేషన్), 2. సిహెచ్ కుమార్ రాజు, (సానిటరీ ఇన్స్పెక్టర్ నగర పంచాయతీ), 3. పి సురేష్ కుమార్ (జూనియర్ అసిస్టెంట్ ఎంపీడీవో)లు, మహిళా జాయింట్ సెక్రటరీగా ఎస్ విజయలక్ష్మి (ఎంపిహెచ్ఎస్) ట్రెజరర్ డాక్టర్ ఆర్ సత్యనారాయణమూర్తి (డబ్ల్యూఈవో పంచాయతీ రాజ్)లు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ఎన్నికల అధికారిగా పిఠాపురం యూనిట్ అధ్యక్షులు ఏ శ్రీకృష్ణ వ్యవహరించగా అసిస్టెంట్ ఎన్నికల అధికారిగా పి సురేష్ వ్యవహరించారు. ఎన్నికల పర్యవేక్షణ అధికారిగా టీ చార్లెస్ పాల్ వ్యవహరించారు. ఎన్నికైన నూతన కమిటీని జోయ్ జిల్లా అధ్యక్షులు గూడేటి రామ్ మోహన్, జిల్లా కార్యదర్శి పాలపర్తిమూర్తి బాబు, జిల్లా ఉపాధ్యక్షులు నరేళ్ళ చంద్రరావు, మట్టపర్తి వెంకటేశ్వరరావు, జిల్లా సంయుక్త కార్యదర్శి కే ప్రసాద్, కార్యనిర్వహణ కార్యదర్శి వై రామకృష్ణులు శుభాకాంక్షలు తెలిపారు. సంఘ అభివృద్ధికి పాటుపడాలని ఈ సందర్భంగా వారు కోరారు.

అంగర ట్రాక్టర్ ట్రక్కు ఆచూకీ లభ్యం

- చడీ చప్పుడు కాకుండా ఖాళీ ప్రదేశంలో ఉంచిన గుర్తు తెలియని వ్యక్తులు

విశాలాంధ్ర - కాకినాడ : కపిలేశ్వరపురం మండలం అంగర గ్రామ పంచాయతీకి సంబంధించిన ట్రాక్టర్ ట్రక్కు కనిపించడం లేదని మీడియాలో అనేక వార్తలు రావడంతో, సమా చారం వెలువడిన మరుసటి రోజునే ట్రాక్టర్ ట్రక్కును అపహరించుకుపోయిన గుర్తుతెలియని వ్యక్తులు చడీ, చప్పుడు కాకుండా రాత్రి సమ యంలో పడమర కంద్రిక జగనన్న కాలనీ వద్ద ఉన్న నిర్మానుష్య రోడ్డు వద్ద వదిలి వెళ్ళిపో యారు. ఈ విషయం పంచాయతీ సిబ్బందికి తెలియడంతో ఆ ప్రాంతంలో ఉన్న ట్రక్కును పంచాయతీ కార్యాలయం వద్ద కు తీసుకువచ్చారు. అజ్ఞా త వ్యక్తుల బండారం బయట పడుతుందని భావించి



ట్రక్కును ఖాళీ స్థలంలో ఇలా వదిలి ఉం టారని గ్రామ ప్రజలు భావిస్తున్నారు. అయితే గ్రామ పంచాయతీకి సంబంధించిన మరి కొన్ని వస్తువుల జాడ కూడా కాన రావడం లేదని ప్రజలు అంటున్నారు. ప్రజలకు ఉపయోగపడే ఇటు వంటి విలువైన వస్తువులు ఎక్కడ ఉన్నాయో తెలు సు కోవలసిన బాధ్యత పంచాయతీ పాలకవర్గ సభ్యుల పైన, పంచాయతీ సిబ్బంది పైనా ఎంతైనా ఉంది.

ఆర్ఆర్బిహెచ్ఆర్ కళాశాలలో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర

విశాలాంధ్ర - పిఠాపురం : పిఠాపురం పట్టణంలోని స్థానిక ఆర్ఆర్బిహెచ్ఆర్ ప్రభుత్వం జూనియర్ కళాశాలలో చేపట్టిన ప్రతిష్టాత్మక స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నవంబర్ నెలకు సంబంధించిన పర్సనల్, కమ్యూనిటీ హైజీన్ అంశంపై విశేష అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. కళాశాల ప్రిన్సిపాల్ వి కేశవరావు విద్యార్థులకు వాటర్, శానిటేషన్, హైజీన పై విపులమైన అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు పరిశుభ్రత పట్ల జాగ్రత్తగా ఉండా లని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా అమ్మాయిల కోసం మెన్స్ట్రుయల్ హైజీన్ మానేజ్మెంట్ పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం కూడా ఏర్పాటు చేశారు. కళాశాల తరగతి గదులు, ప్రాంగణం, ఆవ రణ మొత్తం స్టాఫ్, విద్యార్థులు కలిసి శుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ వి కేశవరావు స్వచ్ఛతపై ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ విద్యార్థులను ఆరోగ్యకరమైన జీవన విధానాల వైపు దారి చూపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏజిఎంసి హుస్సేన్ మోయుద్దీన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డి కాశీ విశ్వనాథం, శోభన్ బాబు, లెక్చరర్లు డాక్టర్ శారద, లక్ష్మీనారాయణ, రామకృష్ణ, కళాశాల ఆఫీస్ ఇంచార్జ్ పల్లా సురేష్, ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

భక్తజనసంద్రంలో వాడపల్లి దివ్య క్షేత్రం

విశాలాంధ్ర - ఆత్రేయపురం : కలియుగ వైకుంఠం కోనసీమ తిరు మల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారికి శనివారం భక్తులు నీరాజనాలు సమర్పించారు. వచ్చిన భక్తు లకు ఎటువంటి ఇబ్బందులు తలెత్త కుండా దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు, ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర్ రావు ఏర్పాటును పూర్తి చేసి పర్యవేక్షించారు. ప్రసాదం వితరణ కౌంటర్ల వద్ద పట్టే సమయంను అడిగి తెలుసు కుంటున్న దేవస్థానం చైర్మన్ ముదు నూరి వెంకటరాజు, ఆలయ డిప్యూటీ కమీషనర్ నల్లం సూర్య చక్రధరరావు, మజ్జిగ, ప్రసాద వితరణ, అన్నదానం నిర్వహించారు. ఆర్టీసీ అధికారులు సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తు లకు ఇబ్బందులు తలెత్త కుండా వివిధ రాష్ట్రాల నుండి ప్రత్యేక బస్సులు నడిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర రావు, సూపరైంట్ పి రాంబాబు వర్మ, రాపాక శ్రీనివాస్, ఆలయ సిబ్బంది, గ్రామస్తులు, వచ్చిన భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా సిఐ విద్యాసాగర్, ఎస్ఐ ఎస్ రాము తన సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.

నగరంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమం

విశాలాంధ్ర - మామిడికుదురు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛదివాస్ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములై పారిశుధ్యాన్ని పరిరక్షించాలని నగరం గ్రామ సర్పంచ్ జాలెం రమణ కుమారి అన్నారు. ప్రతీ నెలా 3వ శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమం నిర్వహిస్తారని తద్వారా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ శాఖ అధ్యక్షుడు జాలెం సుబ్బారావు, పంచాయతీ సెక్రటరి సురేష్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షునికి సత్కారం

విశాలాంధ్ర – అమలా పురం : ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎంఎన్‌వి ప్రసాద్ (మండేల బాబీ)కి శనివారం కాపు కళ్యాణ్ మండపంలో జరిగిన కాపు వన సమారాధనలో సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో కాపు నాయకులు మెట్ల రమణ బాబు యాళ్ళ దొరబాబు, గంధం పల్లంరాజు, అల్లాడ స్వామి నాయుడు, చిక్కాల గణేష్, మోకా వెంకట సుబ్బారావు, నల్లా స్వామి, డాక్టర్ గోలకోటి రంగారావు, ఆకెట్టి ఆదిబాబు, వలవల శివరావు తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ బ్లెసన్ సోదరుడుకు ప్రభుత్వ ఉద్యోగం

విశాలాంధ్ర – ఆలమూరు : విధి నిర్వహణలో మృతి చెందిన కానిస్టేబుల్ బ్లెసన్ జీవన్ సోదరుడు సుంకర అలెక్స్ జీవన్‌కు ప్రభుత్వ ఉద్యోగ నియమాక పత్రాన్ని శనివారం కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చేతుల మీదుగా అందజేశారు. విధి నిర్వహణలో భాగంగా జరిగిన రోడ్డు ప్రమాదంలో అప్పటి ఆలమూరు ఎస్సై అశోక్‌తో పాటు ఆత్రేయపురం స్టేషన్లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న బ్లెసన్ మృతి చెందిన విషయం తెలిసిందే. ఆయన సోదరుడు అలెక్స్ జీవన్‌కు రామచంద్రపురం జూనియర్ కాలేజీలో జూనియర్ అసిస్టెం ట్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో ఆ ఉత్తర్వులు కాపీని శనివారం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చేతుల మీదుగా తీసుకున్నారు. ఉద్యోగ బాధ్యతలు స్వీకరించనున్న అలెక్స్ జీవనను ఎమ్మెల్యే బండారు సత్యానందరావుతో పాటు టిడిపి నాయకులు సత్తిబాబు, సలాది నాగేశ్వరరావు అభినందించారు.

భవిష్యత్ ఉన్నతికి గ్రంథాలయాలు దోహదం

విశాలాంధ్ర – కొత్తపేట : గ్రంథాల యాల్లో ఉన్న విజ్ఞానాన్ని సద్వినియోగం చేసు కుంటే భవిష్యత్తు ఉన్న తికి ఎంతగానో దోహద పడుతుందని కొత్తపేట మండల విద్యాశాఖ అధికారి ఎం హరిప్రసాద్ విద్యార్థులకు ఉద్బోధించారు.

58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా గ్రంథ పాలకురాలు కుంచే సునీత ఆధ్వర్యంలో శని వారం ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను ఎంఈఓ హరిప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యా ర్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక పఠ నంపై ఆసక్తిని పెంచుకోవాలన్నారు. ఇంటర్నెట్ వంటి సాంకే తికత అందు బాటులోకి వచ్చినప్పటికీ, పుస్తక పఠనానికి ఉన్న ప్రాధాన్యత తగ్గలేదన్నారు. పుస్తకాలను చదవడం ద్వారా మేధో సంపత్తి పెంపొందుతుందని, సమాజంలో ఉన్నత స్థానం లభి స్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏకేవి కృష్ణ, కె సుధాకర్, కె కామాక్షి, నూక పేయి శివరత్నం పాల్గొన్నారు.

జాతీయ స్థాయి టెన్నికాయిట్ పోటీలకు వానపల్లి విద్యార్థిని

విశాలాంధ్ర – కొత్తపేట : వానపల్లి జిల్లా ప్రజాపరిషత్ ఉన్నతపాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థిని పలివెల లావణ్య జాతీయ స్థాయి టెన్నీ కాయిట్ పోటీలకు ఎంపికైన ట్లు ప్రధానోపాధ్యాయులు ముద్రగడ వెంకటేశ్వరరావు తెలి పారు. ఈ నెల 8, 9వ తేదీలలో బాపట్ల జిల్లా, చీరాలలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొని, ఈ నెల 26 నుండి 30 వరకు జమ్మూ కాశ్మీర్‌లో జరుగు జాతీయ స్థాయి పోటీలకు ఎం పికైనట్లు తెలి పారు. విద్యార్థినికి వ్యాయామ ఉపాధ్యా యులు ఎస్ వెంకటర మణ తర్ఫీదు ఇచ్చారు. లావణ్యను ప్రధానో పా ధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచ్ పల్లి భీమారావు, విద్యాక మిటీ చైర్మన్ శ్రీనివాసరావు అభినందించారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

విశాలాంధ్ర – ఐ పోలవరం : ఐ పోలవరం మండలం మురమళ్ళ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్ మరియు ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు కోటి 71 లక్షలతో శంకుస్థాపనలు చేశారు. ప్రజలకు అత్య వసరంగా ఉన్న మురమళ్ళ గ్రామంలో నాలుగు రోడ్లు, గ్రామ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి అభివృద్ధిని ప్రధాన అజెండాగా పెట్టుకుని ముందుకు సాగుతోందని అన్నారు. ముమ్మిడివరం నియోజకవర్గంలో సమగ్రాభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని, త్వరలోనే అన్ని గ్రామాల్లో రోడ్ల అధునికరణ, మరమ్మత్తులు, డ్రైనేజీ వ్యవస్థ బలోపేతం చేయిస్తామని తెలిపారు. మురమళ్ళ గ్రామంలో కోటిన్నర రూపాయల పైగా పనులకు శంకుస్థాపన నిర్వహించడం చాలా ఆనందంగా ఉందనీ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు గుత్తుల సాయి, సాగిరాజు సూరిబాబు రాజు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఏజెన్సీ ప్రాంతంలో ఎస్‌విఎం సేవలు మరింత విస్తృతం

విశాలాంధ్ర – పెద్దాపురం : ఏజెన్సీ ప్రాంతంలో శాంతి వర్ధన మినిస్ట్రీస్ (ఎస్‌విఎం) సేవలు మరింత విస్తృతం చేయనున్నామని పులిమేరు శాంతి వర్ధన విభిన్న ప్రతిభ వంతుల పాఠశాల చైర్మన్ అండ్ డైరెక్టర్ రాయవరపు వీర బాబు, ఆ సంస్థ సిఈఓ రఘువీర్ అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి మండలం బీమవరం, ఇప్పంపల్లి గ్రామాల గిరిజన ప్రజలకు శనివారం అమెజాన్, డొనేట్ కార్డు సహాయ, సహకారంతో సుమారు 200 మందికి రూ.1500 విలువ గల కిరాణా కిట్లను వారి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వీరబాబు, రఘువీర్ మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా శాంతి వర్ధన సంస్థ పని చేస్తుందన్నారు. ఇటీవల కురిసిన మెంతా తుపాను వల్ల ఏజెన్సీ ప్రాంతంలో ఇబ్బంది ఎదుర్కొన్న గ్రామాల్లో నిత్యావసర వస్తువులు అందజేయడం జరుగుతుందన్నారు. విపత్తుల సమయంలో సంస్థ నుంచి అందిచల్సిన సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయాన్నారు. ఏజెన్సీ ప్రంత ప్రజలు సంస్థ సేవలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అనంతరం ఆయా గ్రామాల్లో ప్రజలకు నిత్యవసర వస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఓ వేణు, వనవాసి ఫౌండర్ అనుదీప్, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేవి పుస్తకాలే

విశాలాంధ్ర – కాకినాడ : పాఠశాల విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీసి వారిని మేధోసంపన్నులను చేసేవి పుస్తకాలు మాత్రమే నని పాఠశాల విద్యాశాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ జి నాగమణి అన్నారు. 58 జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా కాకినాడ వివేకానంద్ పార్కులో గల గాంధీనగర్ శాఖా గ్రంథాలయంలో 15.11.2025 శనివారం పుస్తక ప్రదర్శనను ఆర్‌జెడి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల పుస్తకములతో పాటు గ్రంథాలయమునకు వచ్చి పుస్తకములు చదువుట ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ ములంపాక శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాలలో గాంధీనగర్ శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వం పోటీ ల్లో పాఠశాల విద్యార్థులు అందరూ పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు వై సత్యనారా యణ మూర్తి, గ్రంథాలయ పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర – కాకినాడ : కాకినాడ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారో త్సవాలలో భాగంగా రెండవ రోజు గ్రంథాలయంలో లభించే వివిధ రకాల పుస్తకాల ప్రదర్శన నిర్వహించుట జరిగినది. ఈ పుస్తక ప్రదర్శనను జిల్లా విద్యాశాఖ అధికారి గా రమేష్, జిల్లా అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ + సత్యన్నారాయణ మరియు ఆడిట్ ఆఫీసర్ ఆఇతుల్లా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి గా రమేష్ మాట్లాడుతూ సమాజంలో పఠన సంస్కృతిని పెంపొందించడానికి ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను వినియోగించుకోవాలని, పుస్తకాలపై ప్రేమను పెంపొందించాలని మా సంస్థ విజ్ఞప్తి చేస్తోంది. జ్ఞానం పంచేది, ఆలోచనలకు వెలుగు నిచ్చేది గ్రంథాలయమందానిని సరైన రీతిలో వినియోగించుకోవడం మన సమాజ భవిష్యత్తు కోసం అత్యంత అవసరం. గ్రంథాలయాలలో అన్నీ రకాల విజ్ఞాన పుస్తకాలు లభిస్తాయని, ఏదైనా ఒక వస్తువు తయారీ విధానం గురించి గాని, గతంలో జరిగిన సామాజిక చరిత్ర గురించి గాని, ఎవరైనా గొప్ప వ్యక్తి గురించి పుస్తకం వ్రాయబడి ఉంటే అది కచ్చితంగా గ్రంథాలయంలో ఉంటుందన్నారు. జిల్లా అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ సత్యన్నారాయణ మాట్లాడుతూ గ్రంథాలయాలలో సామాజిక, తాత్విక, వేదాంత విజ్ఞానము, పిల్లల పెంపకం, పిల్లల పేర్లు, వ్యవస్థ, వ్యవస్థ విధి విధానాలు ఇలా ఎన్నో రకాల అంశాలలో పుస్తకాలు ఉంటాయని, ఏదైనా విషయం తెలుసుకోవాలనే ఉత్సాహం ఉన్న వారికి గ్రంథాలయం ఒక విజ్ఞాన కూడలి అవుతుందని, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వెంకటరావు మాట్లాడుతూ తూర్పు గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడుచున్న ఈ 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు అన్ని శాఖ గ్రంథాలయాలలో ఘనంగా నిర్వహించుట జరుగుచున్నదని, ఈ సందర్భముగా విద్యార్థిని విద్యార్థులకు వివిధ పోటీ పరీక్షలు నిర్వహించుట జరుగుచున్నదని, కావున విద్యార్థులందరూ తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు. ఉప గ్రంథాలయాధికారి ఇన్‌చార్జ్ ఖ కిషోర్ మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాలు ప్రతీ సంవత్సరం క్రమం తప్పకుండా నిర్వహించడం జరుగుతుందని ఈ సంవత్సరం కూడా నవంబర్ 14 నుంచి 20 వరకు ఈ వారోత్సవాలు నిర్వహిస్తారని, ఈ వారోత్సవాల్లో భాగంగా వివిధ రకాల పోటీలు నిర్వహిస్తారని ఈ పోటీలలో అన్ని పాఠశాలలు విద్యార్థిని విద్యార్థులు తప్పనిసరిగా పాల్గొనవలసిందిగా కోరుతున్నారు.

వృద్ధాశ్రమానికి రూ.50 వేలు విరాళం

విశాలాంధ్ర – రాజోలు : మలికిపురం మండలం విశ్వేశ్వరపురం గ్రామంలో ఉన్న మేరీ మాత వృద్ధుల అనాథాశ్రమంలో ఉన్న వృద్ధుల అవసరాల నిమిత్తం లక్కవరం గ్రామానికి చెందిన యువ పారిశ్రామికవేత్త ముదునూరి ప్రసాదరాజు శనివారం రూ.50 వేలు విరాళం అందించారు. వారి తల్లి దండ్రులు ముదునూరి గురాజు, వెంకట నరసమ్మ జ్ఞాపకార్థం ఈ విరాళం అందించారు. ఈ సందర్భంగా సోషల్ అప్లి లేట్ కౌన్సిలర్ సిస్టర్ అనిత్ మరియా మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని భావించి ఆర్థిక సహాయం అందించిన ప్రసాద రాజుకి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్కవరం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రుద్రరాజు గోపాల కృష్ణ రాజు, ఫాదర్ నత్త జోసెఫ్, సిస్టర్ లు సుసన్ అబ్రహం, మర్లిన్, ప్రశాంతి, ఫలియోల తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధిత కుటుంబాలను ఆదుకుంటాం

– ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

విశాలాంధ్ర – ఆత్రేయపురం : మండలం మేర్లపాలెంలో శనివారం తెల్లవారుజామున జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబాలను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పరా మర్శిం చారు. ప్రమాదంలో ఇంటిలోని అన్ని సామాన్లు దగ్ధమై కట్టుబట్టలతో మిగిలిన ములగలేటి వెంకన్న, కొమ్మర సుబ్బలక్ష్మి, ములగలేటి సంతోషం కుటుంబాలను ఓదార్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాధితులకు స్వీయ నిధుల నుండి నగదు సహాయం, బియ్యం, నిత్యావసర సరుకులను అందజేశారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నుంచి లభించా ల్సిన సహాయాలు త్వరితగతిన అందే విధంగా అన్ని చర్యలు తీసుకుంటామని, పూర్తి సహాయం అందించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

శ్రీ వీరేశ్వరస్వామి అన్నదాన ట్రస్ట్‌కి విరాళం

విశాలాంధ్ర – ఐ పోలవరం : మురమళ్ళ గ్రామంలో నిత్యం ఆధ్యాత్మిక శోభతో, నిత్యకల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న మురమళ్ళ శ్రీ వీరేశ్వరస్వామి నిత్యాన్నదాన ట్రస్ట్‌కు శనివారం స్థానిక భక్తుడు విరాళం అందించారు. వివరాలు ప్రకారం మురమళ్ళ గ్రామానికి చెందిన గోకవరపు రామకృష్ణ దంపతులు రూ.10,116 (పదివేల నూట పదహార్లు)శ్రీవీరేశ్వర అన్నదాన ట్రస్ట్‌కు అందజేశారు. ఈ సందర్భంగా విరాళం అందచేసిన దాతకు అర్చకులు ప్రత్యేకదర్శనం చేయించి, స్వామివారి శేషవస్త్రం, స్వామి చిత్రపటం, స్వామి ప్రసాదం అందచేసి సత్కరించారు. విరాళం దాతను చైర్మన్ దాట్ల రామకృష్ణం రాజు, ఆలయ సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి వి సత్యనారాయణ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

18న సీపీఐ జిల్లా సమితి సమావేశం

విశాలాంధ్ర - అమలా పురం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సీపీఐ సమితి సమావేశం ఈనెల 18న ఉదయం 10 గంటలకు అమలాపురం ఎస్టీ యూ భవన్‌లో జరుగుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి దేవ రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. పార్టీ సభ్యత్వాలు-ప్రజా సంఘాల నిర్మాణం. ఖమ్మంలో జరిగే సిపిఐ శతవసంతాల ముగింపు సభ అసైన్డ్ భూముల పరిరక్షణ. జనగణన కులగణన చేసి బీసీ లకు 42% రిజర్వేషన్స్ అనే అంశం పై రౌండ్ టేబుల్ సమావేశ తేదీ నిర్ణ యం. సిపిఐ శతవసంతాల అంబేద్కర్ కోనసీమ జిల్లా సభ నిర్వహణ తేదీ ఖరారు వంటి అంశాలపై చర్చ జరుగుతుందని సమితి సభ్యులు సకాలంలో హాజరు కావలసిందిగా దేవ రాజేంద్ర ప్రసాద్ కోరారు.

బీహార్ ఎన్నికల్లో కూటమి చారిత్రాత్మక విజయం

అనపర్తిలో కూటమి శ్రేణుల సంబరాలు

విశాలాంధ్ర - అనపర్తి : బీహార్ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం చారిత్రాత్మక విజయం సాధించినందుకు బీహార్ ప్రజలకు అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామ కృష్ణారెడ్డి అభినందనలు తెలిపారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రమైన అనపర్తిలోని దేవిచౌక్ సెంటర్లో బీహార్ ఎన్నికలలో కూటమి విజయం పై కూటమి శ్రేణులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ"ప్రగతిని కోరుకునే ప్రజలు ఎవరిని ఎంచుకుంటారో మరోసారి బీహార్ నిరూపించింది. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ప్రగతి పథంలో దూసుకెళుతోంది. అదే మార్గాన్ని ప్రజలు సమర్థించారు" అని అన్నారు.అలాగే నితీష్‌కుమార్ నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి సీట్లతో, 201 సీట్ల తన విజయం సాధించి విజయ దుందుభి మోగించిందని , భారతీయ జనతా పార్టీ పోటీ చేసిన 95% స్థానాల్లో విజయం సాధిస్తోందని తెలిపారు. రాహుల్ గాంధీ చేసిన "ఓట్ల చోరీ" ఆరోపణలను ప్రజలు నమ్మలేదని, మోదీ నాయకత్వంలోని భారతదేశం ప్రగతి శిఖరాలకు చేరుకుంటుందన్న నమ్మకంతో ప్రజలు ఏకపక్ష తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, నితీష్‌కుమార్‌కు అనపర్తి నియోజకవర్గం తరపున అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనపర్తి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జుత్తుక సూర్యకుమారి, జనసేన నాయకులు ఆర్.నాగు, అనపర్తి మండలం జనసేన నాయకులు ప్రసాద్ రెడ్డి, పాలమూరు గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ద్వారంపూడి ఈశ్వర్ రెడ్డి, స్టీల్‌కొట్టు వెంకటరెడ్డి, సతీష్, సుధాకర్ రెడ్డి, నూతిక బాబురావు, చౌదరి, జుత్తుక కృష్ణ పాల్గొన్నారు

గ్రంథాలయ వారోత్సవాల పుస్తక ప్రదర్శన

విశాలాంధ్ర - అనపర్తి : అనపర్తిలో గ్రంథాలయం శాఖలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో రెండోవ రోజు పుస్తక ప్రద ర్శన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల ఉపాధ్యాయుడు పి.మూర్తి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ గ్రం థాలయం విజ్ఞాన గని అన్నారు, ప్రతి ఒక్కరూ గ్రంథాలయంలోని పుస్త కాలను చదువుకోవడం ద్వారా ఉద్యోగ పోటీ పరీక్షలకు దోహద పడుతుందన్నారు. ఈ రోజుల్లో పుస్తక పఠనం తగ్గు తోందని ఆందోళన వ్యక్తం అవుతోంది. అలాంటి తరుణంలో, ఈ పుస్తక ప్రదర్శన మనందరినీ పుస్తకాలతో తిరిగి అనుసంధానించడానికి ఒక అద్భుతమైన అవకాశంఅని అన్నారు. ఇక్కడ వివిధ రకాలైన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి జి .అభిలాష్,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

జాతి సమైక్యతే లక్ష్యం

- రాజకీయ పార్టీలకు అతీతంగా ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర - అమలాపురం : శెట్టి బలిజ జాతి సమైక్యత నినాదంతో అమలాపురంలో కొంకాపల్లి సత్తెమ్మ తల్లి గుడి వద్ద శనివారం జరిగే శెట్టిబలిజల 4వ కార్తీక వన సమారాధన ఆత్మీయ సమ్మేళనంను విజయవంతం చేయాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. ఆత్మీయ సమ్మేళనానికి సంబంధించిన ఏర్పాట్లను మంత్రి సుభాష్, ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణరావు, సంఘ పెద్దలు వాసంశెట్టి సత్యం, ఇతర సంఘ నాయకు లతో కలిసి పరిశీలించారు. మీడియా సమావేశంలో సంఘ నాయకులతో కలిసి మంత్రి సుభాష్ మాట్లాడుతూ స్వల్ప వ్యవధి లో ఈ వన సమారాధన నిర్వ హిస్తున్నామని, ఇదే మా ఆహ్వానంగా భావించి ఉభయ తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన శెట్టి బలిజ నాయ కులు, సంఘీయులు ఆత్మీయ సమ్మే ళనంకు హాజరు కావాలని కోరారు. ఈ ఏడాది సుమారుగా 2 లక్షలు మంది హాజరు అవుతారని అంచనా వేస్తున్నామ న్నారు. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా నిర్వహిం చుకునే ఈ కార్యక్రమానికి జాతి సంఘీయులు హాజరై విజయవంతం చేయా లన్నారు. ఆత్మీయ కలయికకు తెలుగు రెండు రాష్ట్రా ల నుంచి సుమారు 300 బస్సులు, కార్లులో తరలివస్తున్నట్లు చెప్పారు. శెట్టి బలిజ సంఘీ యుల ఉద్ధరణ కోసం శెట్టిబలిజ యాక్షన్ ఫోర్స్ స్థాపించారు. అట్టడుగున ఉన్న సంఘీయులను ఆదుకునేందుకు మంత్రి సుభాష్ కోటి రూపాయల భూరి విరాళం ప్రకటించారని, వచ్చే సోమవారం నాటికి ఎస్ఏఎఫ్ అకౌంట్లో జమ చేస్తా మన్నారు. ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ రావు మాట్లా డుతూ రాజకీయ పార్టీలకు అతీతంగా జరిగే ఈ ఆత్మీయ కలయిక జాతిలో ఐకమత్యం, స్నేహం, సాన్నిహిత్యం, ఆత్మవిశ్వాసం, మనో నిబ్బరంతో ముం దుకు సాగేందుకు దోహద పడుతుందని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణరావు, మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం, గుత్తుల సాయి, వాసంశెట్టి చిన బాబు, చొల్లంగి అప్పాజీ, రాయుడు సత్య ఋషి, దొంగ శ్రీను, గుత్తుల నాగేశ్వరరావు, చొల్లంగి వెం కటరమణ, మామిడి శెట్టి శివ రామప్రసాద్, పలివెల శ్రీనివాస్, వాసంశెట్టి జగదీష్, అనిశెట్టి శ్రీను, బొంతు సత్తిబాబు, దంగేటి శ్రీనివాస్, దొమ్మేటి రాధాకృష్ణ, దొంగ సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

ఏరియా ఆసుపత్రిలో గర్భిణులకు సామూహిక శ్రీమంతాలు

విశాలాంధ్ర - అనపర్తి: అనపర్తి ఏరియా ఆసుపత్రిలో గర్భిణీలకు సామూహిక శ్రీమంతాల కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆసుపత్రి సూప రింటెండెంట్ తాడి రామ గుర్రెడ్డి తెలిపారు. అనపర్తి నియోజకవర్గ పరిధిలో ఉన్న 7వ , 8వ నెల గర్భిణీలు ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కాకినాడకు చెందిన వర్ధినీడి విజయలక్ష్మి శ్రీ పరంజ్యోతి సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ పరంజ్యోతి భగవతి భగవాన్ ఆశీస్సులతో, స్వంత నిధులతో ఈ శ్రీమంతాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అనపర్తి శాసన సభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, %ణజ¬ూ% పద్మ ముఖ్య అతిథులుగా పాల్గొన నున్నారు. శనివారం ఉదయం 9 గంటల నుంచి జరగనున్న ఈ కార్యక్రమానికి సంబంధిత వైద్యాధికారులు, సిబ్బంది గర్భిణులకు సమాచారం అందజేసి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పద్మశ్రీ, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ తరుణ్ కోరారు.

కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో క్యూ కడుతున్న పరిశ్రమలు

రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులతో రికార్డు : ఎంపీ మహేష్

విశాలాంధ్ర - ఏలూరు : విశాఖ సిఐఐ భాగస్వామ్య సదస్సులో 13 లక్షల కోట్లకు పైగా విలువైన ఒప్పందాలు కుదరటం గర్వించదగ్గ విషయమని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ కృషి వల్ల పరిశ్రమల స్థాపన, పెట్టుబడులకు మెరుగైన గమ్య స్థానాల్లో ఒకటిగా ఏపీ నిలబడు తోందన్నారు. వైసీపీ ప్రభుత్వం చేసిన విధ్వంసంతో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ఎవరూ ముందుకు రాని పరిస్థితులు ఏర్పడ్డాయి. కానీ విజనరీ లీడర్ చంద్రబాబుకి తోడు యువనేత ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ ఎంతో కష్టపడి పారిశ్రామికవేత్తలను ఒప్పించి పెట్టుబడులకు గమ్యస్థానంగా ఏపీని తీర్చిదిద్దుతున్నారన్నారు. వేగంగా పరిశ్రమలకు అనుమతులు ఇవ్వడం, రియల్ టైం అనుమతులు, ప్రోత్సాహకాలతో ఇన్వెస్టర్లకు భరోసా ఇస్తుండటంతో పరిశ్రమలు క్యూ కడుతున్నాయన్నారు. ప్రధానమంత్రి మోదీ మేక్ ఇన్ ఇండియా, చంద్రబాబు నాయుడు విజన్ 2047 లక్ష్యాలను సాధించే దిశగా విశాఖ భాగస్వామ్య సదస్సు సూపర్ హిట్ కావడం రాష్ట్రానికే గర్వకారణం అన్నారు. ఇందుకుగాను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ కు, కూటమి ప్రభుత్వానికి అన్ని విధాలా సహకరిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు.

'మధ్యాహ్న భోజనం' నాణ్యతలో రాజీ పడొద్దు

- తరచూ ఆకస్మిక తనిఖీలు చేస్తా...
- నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై చర్యలు తీసుకుంటా : కలెక్టర్

విశాలాంధ్ర - ఏలూరు: ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యతను ఉపాధ్యాయులు పరిశీలించిన తరవాతే విద్యార్థులకు అందించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి విద్యాశాఖాధికారులను ఆదేశించారు. స్థానిక అశోక్ నగర్ లోని కె.పి. డి టి హైస్కూల్‌ను శనివారం కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి మధ్యాహ్న భోజనం నాణ్యత,విద్యా బోధనల స్థాయిలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం నాణ్యత విషయంలో ఏజెన్సీ వారు, ఉపాధ్యాయులు ఎటువంటి రాజీ పడవద్దన్నారు. విద్యార్థులు, వారి తల్లితండ్రుల సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోనికి తీసుకోవాలని, మధ్యాహ్న భోజనం రుచి, శుచి తప్పనిసరిగా ఉండేలా ఉపాధ్యాయులు బాధ్యత వహించాలన్నారు.`కొంతమంది విద్యార్థులు ఇంటివద్దనుండి బాక్స్ లలో భోజనాన్ని తీసుకురావడంపై కలెక్టర్ వారిని పిలిచి అందుకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ విద్యార్థులతో కలిసి భోజనం చేసి, నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులను సమస్యలను గురించి కలెక్టర్ అడుగగా, పాఠశాలలో ఫ్యాన్లు తక్కువగా ఉన్నాయని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఫ్యాన్లు ఏర్పాటుచేయాలని విద్యార్థులు కోరారు. ఈ విషయంపై వెంటనే చర్యలు తీసుకోవాలని డీఈఓ ను కలెక్టర్ ఆదేశించారు. ఎంఈఓలు, ప్రతిరోజు భోజనాన్ని తనిఖీ చేయడం, పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, పర్యవేక్షించడం తమ పర్యటనలో ఒక భాగం చేసుకోవా లన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి వెంకటలక్ష్మమ్మ, ఎంఈఓ వి.అరుణ్ కుమార్, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు నాగముణేశ్వరరావు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

సంక్రాంతి నాటికి రహదారులు పూర్తి చేయాలి

విశాలాంధ్ర - చింతలపూడి రూరల్ : సంక్రాంతి నాటికి రహదారుల పనులన్నీ పూర్తి చేసి ప్రజల వినియోగానికి అందు బాటులోకి తేవాలని చింతలపూడి శాసన సభ్యులు రోషన్‌కుమార్ ఆర్అండ్ బి ఉన్నత అధికారులను కోరారు. శనివారం ఏలూరు ఆర్ అండ్ బి సర్కిల్ కార్యాలయంలో అధికారులు, కాంట్రాక్టర్లతో సమీక్ష నిర్వహించారు. రోడ్ల మరమ్మతులకు నిధులు మంజూరై నప్పటికీ ,పనులలో జాప్యం చేయడం పట్ల ఒకింత అసహనాన్ని వ్యక్తం చేశారు. ఏలూరు జంగారెడ్డిగూడెం రహదారి ఆరు కిలోమీటర్ల మేర 10:30 కోట్ల వ్యయంతో నిర్మించనున్నట్లు రోషన్ కుమార్ తెలిపారు. సోమవారం నుండి రోడ్డు పనులు ప్రారంభిస్తామని ఆదివారం భూమి పూజ చేస్తామని రోషన్ కుమార్ పేర్కొన్నారు. ఆడమిల్లి వంతెన డైవర్షన్ పనులు 20 లక్షలతో ప్రారంభించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. చింతలపూడి రావికంపాడు రోడ్డు ఆరు కోట్ల వ్యయంతో నిర్మించ నున్నారని వారం రోజులలో పనులు ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. చింతల పూడి పట్టణంలో, ధర్మాజీగూడెంలో సీసీ రోడ్ల నిర్మాణానికి నాలుగు కోట్లతో ప్రతిపాదన పొందామన్నారు. నియోజవర్గంలో అన్ని ముఖ్య రహదారులు సంక్రాంతి నాటికి పూర్తి చేసే దిశగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు.

బిర్సా ముండా 150వ జయంతి ముగింపు వేడుకలు



విశాలాంధ్ర - రాజమహేంద్ర వరం : సాసా కార్యక్రమంలో భాగంగా పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురంధేశ్వరి కలెక్టరేట్ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు సోము వీర్రాజు, జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ తదితరులు పాల్గొన్నారు. భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి వేడుకల ముగింపు కార్యక్రమం శనివారం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురంధరేశ్వరి శాసన మండలి సభ్యులు సోము వీర్రాజు, జిల్ జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల విద్యార్థినీలు, బాలికల కళాశాల వసతి గృహం%-%1, 2 విద్యార్థినీలు అందించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. గిరిజన సంప్రదాయ నృత్యాలు, గీతాలు, కళారూపాలు కార్యక్రమానికి ప్రత్యేకమైన చైతన్యం తీసుకొచ్చాయి. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రధానోత్సవంలో 15 రోజుల పాటు నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో విజేతలను సత్కరించారు.

జాతీయ గ్రంథాలయ ఉత్సవాలు

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి శాఖ గ్రంథాలయంలో శుక్రవారం 58వ జాతీయ గ్రంథాలయ ఉత్సవాలు దే వరపల్లి గ్రామ సర్పంచ్ కడిమి వీర కుమారి జాతీయ పతాకాన్ని ఆవిష్కరిం చారు అదే విధంగా గోపాలపురం జనసేన పార్టీ ఇంచార్జ్ సువర్ణ రాజు సరస్వతి విగ్రహం జ్యోతి ప్రజలను చేసి వారోత్సవాలను ప్రారంభించారు ఈ సందర్భంగా డి సువర్ణ రాజు మాట్లాడుతూ గ్రంథాలయాలను ప్రతి ఒక్కరు ఉపయోగించుకుని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అన్నారు ముందుగా హై స్కూల్ విద్యార్థులు వందేమాతర గీతాన్ని ఆలపించారు అదేవిధంగా మాజీ ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ జన్మదిన పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఉండవెల్లి కృష్ణారావు మాధవరపు వెంకటేశ్వర్లు జోగిన గంగాధర్ స్థానిక పెద్దలు పాల్గొన్నారు విద్యార్థులకు స్వీట్ లను అందజేశారు వందన సమర్పణ గ్రంథాలయ అధికారి సత్యనారాయణ చేశారు

ఘనంగా సహకార వారోత్సవాలు

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి సొసైటీలో శుక్రవారం 72వ సహకార వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం సొసైటీ అధ్యక్షుడు ఉప్పులూరి రామారావు డైరెక్టర్లు కవల సీతారత్న సూర్యకుమారి తంగెళ్ల శ్రీనివాస్ సహకార జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు ఉప్పులూరి రామారావు మాట్లాడుతూ దేవరపల్లి సొసైటీలో సహకార వారోత్సవాలు ప్రతి సంవత్సరం నవంబర్ 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి కల్లూరి శ్రీనివాస శర్మ గుల్ల వెంకటేశ్వరరావు మణికంఠ సురేష్ రైతులు పాల్గొన్నారు అదేవిధంగా సహకార ఉత్సవాల సందర్భంగా సొసైటీ పరిధిలోని దేవరపల్లి రామన్నపాలెం సుబ్బరాయపురం దోమంతన గూడెం కొత్తగూడెం అచ్చయ్యపాలెం బుచ్చయ్యపాలెం నూకల ఎంపీపీ స్కూల్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు విద్యలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి 1500 రూపాయలు చొప్పున నగదు బహుమతి అందజేశారు ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు ఉప్పులూరి రామారావు మాట్లాడుతూ విద్యార్థులు పోటీ తత్వం పెంపొందించేందుకు సొసైటీ పరిధిలో విద్యార్థులకు సిసిఎఫ్ నుండి సంఘం పరిధిలో గ్రామా లోవిద్యార్థులకు అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతి అందజేస్తున్నట్లు తెలిపారు.

భాష్యం స్కూల్‌లో బాలల దినోత్సవం

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి భాష్యం స్కూల్లో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భాష్యం జోనల్ ఇంచార్జ్ వి ఆంజనేయులు మాట్లాడుతూ భారత దేశ తొలి ప్రధానమంత్రి చాచా నెహ్రూ చెప్పిన విధంగా నేటి బాలలే రేపటి పౌరులని వారి చేతిలో దేశ భవిష్యత్తు నిర్మితమవుతుందని అన్నారు.. విద్యార్థులంతా ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాని కోసం నిరంతరం శ్రమించాలని అన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో బాల్యస్మృతులు మరపురానివని అన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో భాష్యం స్కూల్ ప్రిన్సిపల్ వి పేరయ్య నాయుడు, చాంప్స్ ప్రిన్సిపల్ షేక్ షబానా ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు

ఆర్టీసీ డిపోలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర

విశాలాంధ్ర - కొవ్వూరు: కొవ్వూరు పట్టణంలో ఆర్టిసి డిపో వద్ద శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ఆర్టీసీ డిపో మేనేజర్ ఎన్ ఎ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా ఉద్యోగులతో స్వచ్ఛంద ప్రతిజ్ఞ చేయించారు బస్టాండ్ పరిసర ప్రాం తాలను డిపో మేనేజర్ నాయక్ సిబ్బంది కలిసి పరిసరాలను శుభ్రపరిచి పిచ్చి మొక్కలను తొలగించి బస్టాండ్ ఆవరణలో పూల మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని డిపో ఎన్ వి నాయక్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టిసి సిబ్బంది పాల్గొన్నారు.

మార్గాని భరత్ రామ్ దోపిడీ చిట్టా వర్ణనాతీతం

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ : మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ దోపిడీల చిట్టా ఒక్కొక్కటిగా వింటుంటే చాలా ఆశ్చర్యం వేస్తోందని, దోచేసినోడి కళ్ళకు అందరూ దోచినట్లే కనిపిస్తారనే చందంగా మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ వ్యవహారం ఉందని తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు మజ్జి రాంబాబు, మార్కండేయస్వామి ఆలయం మాజీ ఛైర్మన్, 23వ డివిజన్ ఇన్‌ఛార్జ్ యిన్నమూరి దీపు అన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. మజ్జి రాంబాబు మాట్లాడుతూ అధికారంలో ఉండగా అవినీతి చక్రవర్తిలా రాజా ఆఫ్ కరప్షన్ మాదిరిగా పార్లమెంట్ పరిధిలో ఇష్టారాజ్యంగా దోచేసుకుని ఇంకా నీతి కబుర్లేంటి భరత్ రామ్ అంటూ నిలదీశారు. భరత్ రామ్ ప్రాణస్నేహితుడు రామశర్మ విప్పిన అవినీతి చిట్టా చూస్తుంటే, ఆధారాలు లెక్కలతో సహా రామశర్మ ఆరోపణలు చేస్తే ఖండించే స్థాయిలో కూడా భరత్ రామ్ లేడన్నారు. అవినీతి చక్రవర్తి భరత్ రామా... తమ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసును విమర్శించేదంటూ నిలదీశారు. భరత్ రామ్‌ను చూసి జనం నవ్వుకుంటున్నారన్నారు. యిన్నమూరి దీపు మాట్లాడుతూ మీడియా సాక్షిగా భరత్ రామ్ గురించి రామ శర్మ చెప్పింది నూటికి నూరు శాతం నిజమన్నారు. తాను వైకాపాలోకి రానని, మొదటి నుంచి టిడిపి అని చెబితే, అధికారులతో దాడులు జరిపిస్తే, మీ వ్యాపారాల సంగతి చూస్తా అంటూ బెదిరించి వైసిపిలోకి బలవంతంగా చేరేలా చేసిన భరత్ ఎన్ని రకాలుగా తనను ఇబ్బంది పెట్టాలో అని రకాలుగా ఇబ్బంది పెట్టారని యిన్నమూరి దీపు వివరించారు. ఇప్పటికైన భరత్ రామ్ తీరు మార్చుకోకపోతే అతని అవినీతి చిట్టా అంతా ఆధారాలతో బయటపెడతామని హెచ్చరించారు. మీడియా సమావేశంలో టీడీపీ నాయకులు ఉప్పులూరి జానకి రామయ్య, కంటిపూడి శ్రీనివాస్, శెట్టి జగదీష్, కడలి రామకృష్ణ, పిల్లి శ్యామ్, ముత్యం సత్తిబాబు, ముద్రగడ జయరామ్, షేక్ బషీర్, చాపల చిన్న రాజు, మదినా సాహెబ్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

కంటమనికి పురందేశ్వరి ఆశీస్సులు

విశాలాంధ్ర-కొవ్వూరు: రాష్ట్ర బిజెపి మాజీ అధ్యక్షురాలు, రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి శనివారం కొవ్వూరు విచ్చేశారు. ఈ సందర్భంగా కొవ్వూరు నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు, నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణ స్వగృహానికి వచ్చి ఆయన కొడుకు కోడలను ఆశీర్వదించారు. కొవ్వూరులో వారి రిసెప్షన్ కు విచ్చేసిన సందర్భంగా ఈమెకు ద్విసభ్య కమిటీ మరో సభ్యులు, రాష్ట్ర తెలుగు రైతు మాజీ కార్యదర్శి జొన్నలగడ్డ చౌదరి, జిల్లా బిజెపి అధ్యక్షులు పిక్కి నాగేంద్ర తదితరులు ఘనంగా స్వాగతం పలికారు.

ఎమ్మెల్యే మద్దిపాటికి సీఎం చంద్రబాబు ఆశీస్సులు

విశాలాంధ్ర - నల్లజర్ల : తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్ రాజు. విశాఖ పర్యటనలో ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిశారు. ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు జన్మదినం పురస్కరించుకుని మర్యాదపూర్వకంగా కలిసి ఆయన ఆశీర్వచనాలు తీసుకున్నారు. ఒక్క రోజులోనే రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పేర్కొన్నారు.

స్వచ్ఛ ఆంధ్రా-స్వర్ణ ఆంధ్రా లక్ష్య సాధనలో భాగస్వామ్యం కీలకం

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : శనివారం రాజమండ్రి రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్. కృష్ణనాయక్ ఆధ్వర్యంలో రెవెన్యూ డివిజనల్ ఆఫీస్ లో స్వచ్ఛ ఆంధ్ర%-%స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించబడింది. కార్యక్రమంలో అధికారులు, సిబ్బందితో కలిసి పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ ప్రజల్లో చైతన్యం పెంపొందించారు. పరిశుభ్రత పట్ల బాధ్యతతో వ్యవహరిస్తే సమాజం మరింత ఆరోగ్యవంతంగా ఎదుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా డివిజనల్ అధికారి ఆర్. కృష్ణనాయక్ మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా స్వచ్ఛ ఆంధ్రా%-%స్వర్ణ ఆంధ్రా కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్తున్నాయని, 2025 ఏడాది పొడవునా ప్రతి నెల ప్రత్యేక అంశంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. పరిశుభ్రతపై ప్రభుత్వాలు చేపడుతున్న చర్యలకు ప్రజల సహకారం అత్యంత కీలకమని, అందరూ బాధ్యతతో పాల్గొంటే స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యం సులభంగా చేరుకోగలమని వివరించారు.కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్‌కు చెందిన అధికారులు, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా దువ్వూరి సుబ్బమ్మ 145 వ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - కడియం : ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు దువ్వూరి సుబ్బమ్మ త్యాగం నేటి తరానికి ఆదర్శమని కడియం ఎంపీపీ వెలుగుబంటి వెంకట సత్య ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం కడియంలో దువ్వూరి సుబ్బమ్మ 145 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎంపిపి మాట్లాడుతూ స్వాతంత్రోద్యమంలో జైలుకు వెళ్లిన తొలి తెలుగు మహిళ దువ్వూరి సుబ్బమ్మ మన కడియం గ్రామస్థురాలు కావటం మనందరికి ఎంతో గర్వ కారణం అన్నారు. దువ్వూరి సుబ్బమ్మ బ్రిటిష్ బలగాలకు ఎదురొడ్డి పోరాడిన దీశాలి అని, అందుకే మహాత్మాగాంధీ ఆమెను దేశ బాంధవిగా పిలిచారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షులు చిక్కాల ఈశ్వరరావు, తోరాటి వసంతరావు, చిలుకూరి శ్రీనివాస రావు, సత్యనారాయణ, నీలకంఠరావు, బొర్రా రామకృష్ణ పాల్గొన్నారు.

గ్రంథాలయాల సందర్శన అలవాటు చేయండి

విశాలాంధ్ర- తాళ్లపూడి : చిన్నతనం నుండే పిల్లకు గ్రంథాలయాలను సందర్శించే అలవాటు చేయాలని తాళ్ల పూడి శాఖ గ్రంథాలయాధికారి నరేష్ కోరారు. శాఖ గ్రంథాలయం తాళ్లపూడిలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు భాగంగా రెండవ రోజు పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అధ్యక్షులు గుండు బోగుల ఆదినారాయణ, వివిధ పాఠశాల సంబంధించినటువంటి ఉపాధ్యాయులు చదువరులు, విద్యార్థులతో కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులందరూ క్రమంగా గ్రంథాలయానికి రావాలని, వినియోగించుకోవాలని చదువురులు కూడా ఇంకా ఎక్కువగా వచ్చి గ్రంథాలయ అభివృద్ధికి తోడ్పడాలని గ్రంథాలయ కమిటీ, సభ్యులు సహకారంతోటి ఇంకా ముందు ముందు గ్రంథాలయాని అభివృద్ధి చెందించాలని కోరారు. గ్రంథాలయ అధికారి నరేష్ 58వ జాతీయ గ్రంథాలయ ప్రతిజ్ఞను చేయించడం జరిగింది. ప్రతి ఒక్కరు గ్రంథాలయ సభ్యత్వాన్ని తీసుకోవాలని కోరారు

ఉపాధి హామీ పనుల గుర్తింపు గ్రామ సభలు పూర్తి

విశాలాంధ్ర - సీతానగరం: మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో 2026-27 మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామ సభలు పూర్తి అయ్యాయి. ఈ సందర్భంగా ఏ పి ఓ సత్యవతి మాట్లాడుతూ సీతానగరం మండలంలో అన్ని గ్రామ పంచాయతీ లలో 2026-27 సంవత్సరం నకు ప్లానింగ్ గ్రామసభలు నిర్వహించడం జరిగినది. మండలంలో అన్ని గ్రామాలలో 672 పనులు గుర్తించడమైనది. దీనిలో పంటకాలువలు 373,చెరువులు 23, పండ్ల తోటలకు కంధకాలు తవ్వకం పనులు 6,పండ్ల తోటల పెంపకం పనులు 6 రైతులకు, సోక్ పిట్స్ 162, ఫారం పాండ్ లు 25, మట్టి రోడ్ల నిర్మాణం పనులు 25, కంపోస్ట్ పిట్స్ 52 పనులు గుర్తించడం జరిగింది అని అన్నారు. ఈ పనుల పై త్వరితగతిన అంచనాలు తయారు చేసి పరిపాలన ఆమోదం తీసుకొని ఉపాధి శ్రామికులకు 100 రోజుల పని కల్పించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు.

బీహార్‌లో ఎన్డీఏ కూటమి విజయం సంబరాలు

విశాలాంధ్ర- గోకవరం : శుక్రవారం వెలువడిన బీహార్ ఎన్నికల ఫలితల్లో ఎన్డీఏ కూటమి భారీ విజయం సాధించడంతో విశ్వ హిందూ ధర్మపరి రక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాస రావు ఆధ్వర్యంలో గోకవరం తంటికొండ రోడ్డు లోని సీఎండీ కార్యాలయం వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కం బాల శ్రీనివాసరావు మాట్లాడుతూ శుక్రవారం బీహార్ ఎన్నికల్లో బీజేపీ ఎన్డీఏ కూటమి భారీ విజయం సాధించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సంద ర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఎన్డీఏ కూటమికి, పార్టీ నాయకులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. నరేంద్ర మోదీ పరిపాలనలో అన్ని రాష్ట్ర ప్రజలు సంతృప్తికరంగా ఉన్నారన్నారు. బీహార్ ఎన్నికల్లో బీజేపీ గురించి తప్పుగా మాట్లాడిన వారికి ఈ ఫలితాలు చెంపపెట్టు అన్నారు. దేశంలోనే అత్యంత ప్రజాధారణ పొందిన పార్టీగా బీజేపీ పార్టీ నిలిచిందన్నారు. ప్రజలందరూ కూడా కాంగ్రెస్ పార్టీని తిరస్కరించారని, బీహార్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వచ్చిన సీట్లే ఇందుకు నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ పార్టీ భారత దేశాన్ని ముక్కలు గా విడదీసి పరిపాలించాలని ప్రయత్నాలు చేస్తుందని, ఆరోపించారు. ఈరోజు బీహార్ లో ఎన్డీఏ కూటమి భారీ విజయాన్ని ప్రతి ఒక్కరూ సెలబ్రేట్ చేసుకోవాలని పిలుపునిచ్చారు.

ఛలో కలెక్టరేట్ ఫోస్టర్ విడుదల

విశాలాంధ్ర - ఏలేశ్వరం : భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునఃరుద్ధరణ చేస్తామని ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరుతూ శనివారం స్థానిక లారీ వర్కర్స్ కార్యాలయం వద్ద నవంబర్ 20 జరిగే "ఛలో కలెక్టరేట్" పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎపి బిల్డింగ్ ఉ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కార్యదర్శి రొంగల ఈశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో భవన నిర్మాణ కార్మికులకు తీరని అన్యాయం జరిగిందని, సంక్షేమ బోర్డు పథకాలు నిలుపుదల చేస్తూ 1214 మెమోని తీసుకొచ్చి భవన కార్మికులకు తీరని అన్యాయం చేశారని ఈ సందర్భంగా అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సంక్షేమ బోర్డు పథకాలు పునరుద్ధరిస్తామని మేనిఫెస్టోలో పెట్టడం జరిగిందని ప్రభుత్వం వచ్చి సంవత్సరం ఆరు నెలలు పూర్తవుతున్న సంక్షేమ బోర్డు పథకాలు ఊసే లేదని, పలుసార్లు మంత్రులను కలిసిన ఎటువంటి స్పందన లేదని ఈ సందర్భంగా అన్నారు. తక్షణమే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పెండింగ్ క్లైములు విడుదల చేసి, సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని అలాగే భవన నిర్మాణ కార్మిక కార్మికులు 50 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి పెన్షన్ ఇవ్వాలని, ఇళ్ళు కట్టుకొనే లబ్ధిదారులకు లోన్లు విడుదల చేసి భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కల్పించాలని కోరుతూ జరిగే రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా కలెక్టరేట్ వద్ద ధర్నాకు జిల్లాలో ఉన్న భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల వర్కింగ్ కమిటీ కో-కన్వీనర్ ఉప్పలపు విజయకుమార్ రాజు, పాకలపాటి సోమరాజు, పిల్ల రాంబాబు, లింగంపల్లి నాగేశ్వరరావు, జి చక్రం, బి వీరబాబు, సిహెచ్ రాజులమ్మ, జి లక్ష్మీ, జి అప్పలరాజు, లక్ష్మీ, వి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి శృంగార వల్లభుడి ఆలయానికి పోటెత్తిన భక్తులు

-స్వామి వారికి రూ. 3.84లక్షల ఆదాయం

విశాలాంధ్ర - పెద్దాపురం : మండలంలోని తొలి తిరుపతి స్వయంభూ శృంగార వల్లభుడి ఆలయానికి శనివారం భక్తులు పోటెత్తారు. ఆలయ ఈఓ వడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందుల తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. అర్చకులు పెద్దింటి నారాయణాచార్యులు, పురుషోత్తమాచార్యులు స్వామి వారిని పూలమాలికలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలోని వివిధ సేవల టిక్కెట్లు, అన్నదానం, కేశ ఖండన ద్వారా స్వామి వారికి 3,84,663 రూపాయలు ఆదాయం సమకూరినట్లు ఈఓ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా సుమారు 22 వేల మంది భక్తులు స్వామి వారిని దర్శించుకోగా 4500 మంది భక్తులకు ప్రసాద వితరణ అన్నదానం ఏర్పాటు చేసినట్లు ఈఓ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, నారాయణాచార్యులు, గ్రామ సర్పంచ్ మొయిళ్ల కష్టమూర్తి ఆలయ సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాష్యత పై వ్యాస రచన పరీక్ష

విశాలాంధ్ర - పెదపూడి : పెదపూడి గాంధీ స్మారక ప్రభుత్వ మహిళ జూనియర్ కళాశాల, పెదపూడి నందు జిల్లా సహకార కేంద్ర బ్యాంక్, పెదపూడి వారు ఆర్థిక అక్షరాష్యత పై వ్యాస రచన పరీక్ష పెట్టడం జరిగినది. ఈ పోటీలో ఇంటర్ ప్రధమ సంవత్సరం మరియు ద్వితీయ సంవత్సరం నుండి బాగా ప్రతిభ కనబరిచిన ఇద్దరేసి విద్యార్థినిలకు మొదటి మరియు రెండవ బహుమతిగా సర్టిఫికెట్స్ అందించి 40 మంది విద్యార్థులకు అన్ని సబ్జెక్ట్స్ మెటీరియల్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ భాను, సిబ్బంది, కాలేజీ ప్రిన్సిపాల్ ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

వైభవంగా శ్రీదేవి, భూదేవి సమేత జనార్ధనస్వామి శాంతి కళ్యాణం

విశాలాంధ్ర - ఆలమూరు : నవ జనార్ధన ఆలయాల్లో ప్రముఖమైన ఆలమూరు గ్రామంలోని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ జనార్ధన స్వామి వారి శాంతి కళ్యాణ మహోత్సవం శనివారం అంగ రంగ వైభవంగా నిర్వహించారు. కొత్తపేట జనసేన ఇన్చార్జి బండారు శ్రీనివాస్, మంగతాయారు దంపతులు, వారి కుమారులు బండారు సచిన్ వేదసాహితి దంపతులు పూజ కార్యక్రమాలు నిరవహించగా అర్చకులు ఖండవల్లి సూర్యనారాయణాచార్యులు, ఖండవల్లి ప్రభాకరాచార్యులు అంగర రంగాచార్యులు, అంగర భగవాన్ ఆచార్యులు కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన బండారు శ్రీనివాస్ కుటుంబసభ్యులకు ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు పలువురు సభ్యులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. నారికేళచ్ఛేధన వద్ద జనార్దనస్వామి వారి మూర్తిని నల్లా వెంకన్న అందజేయగా, పాదాల విగ్రహాన్ని ఏపుగంటి రమణయ్య దంపతులు అందజేశారు. వీటిని బండారు శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రతిష్టించారు. అనంతరం వాస్తు హెూమం నిర్వహించారు. నవ జనార్ధన ఆలయాల్లో నాలుగవదయిన జనార్ధన స్వామి వారి ఆలయంలో జరిగిన శాంతి కల్యాణంలో పాల్గొనడం స్వామివారి అనుగ్రహమని బండారు శ్రీనివాస్ అన్నారు. ఆలయం దినదినాభివృద్ధి చెందుతుందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గము నుంచి విచ్చేసిన పలువురు కూటమి నాయకులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు మండల అధ్యక్షులు సూరపరెడ్డి సత్య, గారపాటి శ్రీనివాస్ చౌదరి, నాగిరెడ్డి వెంకటేశ్వరరావు, వటిపల్లి సతీష్, ఈదల నల్ల బాబు, ఈదల రాంబాబు, సలాది (జెపి) కేతా రాంబాబు, చల్లా బాబి, బొక్క ఆదినారాయణ, చింతపల్లి సత్తిపండు, కట్టా రాజు, పడాల అమ్మి రాజు, తోట వెంకటేశ్వరరావు, నామాల సుబ్బారావు, చిన్నం సుబ్బలక్ష్మి, బొబ్బా రాంబాబు, డి విజయలక్ష్మి, అయినవిల్లి శ్రీను, కూటమి నాయకులు పాల్గొన్నారు.

వోల్ట్రాన్ భాగస్వామ్యంతో టాటా ఈవీ మెగా చార్జింగ్ స్టేషన్లు ప్రారంభం

విశాలాంధ్ర - రాజమండ్రి: ప్రముఖ ఫోర్ వీలర్ ఈవీ తయారీదారు అయిన టాటా.ఈవీ, వోల్ట్రాన్ సంస్థ భాగస్వామ్యంతో ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా 14 కొత్త టాటా.ఈవీ మెగాచార్జర్ స్టేషన్లను ప్రారంభించింది. ఈ సందర్భంగా టాటా ప్రయాణీకుల విద్యుత్ వాహన సంస్థ మరియు టాటా మోటార్స్ ప్రయాణీకుల వాహనాల విభాగం యొక్క చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్ బాలజీ రాజన్ మాట్లాడుతూ ఈవీ వినియోగదారులకు అపూర్వమైన సౌకర్యం, విశ్వసనీయత మరియు సవా హామీని అందించేలా రూపొందించబడ్డాయన్నారు. టాటా.ఈవీ మెగాచార్జర్ల నెట్వర్క్ ను దేశవ్యాప్తంగా 70కి పైగా క్రియాశీలక ప్రాంతాలకు పెంచుతుందని, ఈ కార్యక్రమం ద్వారా, టాటా.ఈవీ, ఛార్జింగ్ పాయింట్ నిర్వహణ సంస్థలతో (సిపివోలు) చురుకుగా భాగస్వామ్యం కుదుర్చుకుని, ప్రధాన అంతర్రాష్ట్ర మార్గాలు మరియు పట్టణ జనసమ్మర్ధ ప్రాంతాలలో అతివేగ ఛార్జింగ్ దారులను (కారిడార్లను) ఏర్పాటు చేస్తోందన్నారు. కంపెనీ యొక్క దీర్ఘకాలిక లక్ష్యం, 2027 నాటికి 4,00,000 కంటే ఎక్కువ ఛార్జింగ్ పాయింట్లను వాటిలో 500 టాటా.ఈవీ మెగాచార్జర్ స్టేషన్లు ఉంటాయన్నారు. "వోల్ట్రాన్ భాగస్వామ్యంతో, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా 14 టాటా.ఈవీ మెగాచార్జర్ స్టేషన్ లను శిక్షణ పొందిన ఉద్యోగులతో ఇరవైనాలుగు గంటలూ పనిచేసే మొట్టమొదటి ఈవీ ఛార్జింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ అతివేగ ఛార్జింగ్ కూడళ్లు ప్రధాన నగరాలను అనుసంధానం చేస్తూ, ఈ రాష్ట్రాల్లోని ముఖ్య ప్రాంతాలలో నిరాటంక ఈవీ ప్రయాణాన్ని సాధ్యం చేస్తాయన్నారు. దేశవ్యాప్తంగా 70కి పైగా టాటా.ఈవీ మెగాచార్జర్ లు ఉన్నాయన్నారు. వోల్ట్రాన్ ప్రతినిధి రాజా శేఖర్ ఉప్పుటూరి మాట్లాడుతూ, "ఆంధ్రప్రదేశ్ %ఉ% తెలంగాణలోని అన్ని ప్రధాన రహదారుల వెంబడి మా ఉమ్మడి బ్రాండ్తో కూడిన టాటా.ఈవీ వోల్ట్రాన్ మెగాచార్జర్ స్టేషన్ లను ప్రారంభించడానికి టాటా.ఈవీ తో భాగస్వామ్యం అయ్యామని చెప్పారు. శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయవాడ హైవే (ఎన్ హెచ్16) లో శ్రీకాకుళం, విశాఖపట్నం, రాజమహేంద్రవరం, ఎలూరు మరియు విజయవాడ మధ్య ప్రయాణించే ఈవీ యజమానులు టాటా.ఈవీ , వోల్ట్రాన్ మెగా చార్జర్, శ్రీకాకుళం, టాటా.ఈవీ వోల్ట్రాన్ మెగా చార్జర్, గన్నవరం, టాటా.ఈవీ వోల్ట్రాన్ మెగా చార్జర్, రాజానగరం, టాటా.ఈవీ వోల్ట్రాన్ మెగా చార్జర్ అనకాపల్లి వద్ద విశ్రాంతి తీసుకొని చార్జింగ్ చేసుకోవచ్చన్నారు. శ్రీకాకుళం విజయవాడ కారిడార్ వెంబడి

ప్రతి స్టేషన్లో అధిక విశ్వసనీయత గల ఆరు చార్జింగ్ కనెక్టర్లు, పరిశుభ్రమైన శౌచాలయాలు మరియు కేఫేటేరియాలు ఉన్నాయని చెప్పారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

విశాలాంధ్ర- కొవ్వూరు: పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరు బాధ్యతని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు కొవ్వూరు పట్టణంలో యానాది కాలనీలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముప్పిడి వెంకటేశ్వరరావు మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి హాజరయ్యారు. ముందుగా మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వర్లు కార్యక్రమంలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రజలతో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యక్తిగత సామాజిక పరిశుభ్రత పాటించాలని ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని మన ఇంటిని ఒంటిని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తినే కాయగూరలు ఎప్పటికప్పుడు శుభ్రపరచుకోవాలని యానాది కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి తొందర్లోనే అనుమతులు వస్తాయని పట్టణంలో తాగునీరుకి ఇబ్బంది లేకుండా చూడాలని డ్రైనేజీలు చెత్తను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు పట్టణం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏ. రామకృష్ణ కౌన్సిలర్ మద్రి రాము స్థానిక ప్రజలు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

విశాలాంధ్ర - రాజానగరం : ప్రతిఒక్కరు మొక్కలు నాటాలని,పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని తూర్పు గోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ వై.మేఘా స్వరూప్ అన్నారు. మండలంలోని దివాన్ చెరువు అటవీ శాఖ పరిధిలోని పుష్కరవనం నందు అటవీ శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధికారుల కార్తీక వనమహోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జాయింట్ కలెక్టర్ తొలుత మొక్కలు నాటరు. ఈ సందర్భంగా జేసీ మాటాడుతూ పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరూ తమ వంతు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యోగులపై నిత్య వత్తిడిని తగ్గించేందుకు, వారిలో నూతన ఉత్సాహాన్ని నింపేందుకు కార్తీక వన సమా రాధన ఎంతో దోహదం చేస్తుందన్నారు. జిల్లా యంత్రాగం, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొనడం ఎంతో ఆనందదాయకమ న్నారు. వన సమారాధన వంటి కార్యక్రమాలు సామూహికత, బృందాత్మకత పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. "ఇటువంటి కలయికల వల్ల అందరిలో ఒకటే అనే భావన బలపడుతుందనీ చెప్పారు.విశిష్ట అతిథిగా విచ్చేసిన జిల్లా అటవీ అధికారి ప్రభాకర్ మాట్లాడుతూ వన సమారాధన వేడుకలను విజయవంతం చేసిన అటవీ శాఖ అధికారులు, సిబ్బంది కృషి ఫలితమని కొనియాడారు.వన సమారాధన, మొక్కలు నాటడం, వన సంరక్షణపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా అధికారులు పేర్కొన్నారు. తొలుత ఉసిరి చెట్టు వద్ద పూజలు చేశారు. అనంతరం నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చిన చిన్నారులు, ఆర్కెస్ట్రా బృంద సభ్యులను సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఆర్. కృష్ణనాయక్, కేఆర్ఆర్సీ ఎస్డిసి ఎస్. భాస్కర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవరావు, అధికారులు ఎస్.సుభాషిణి, శాంతామణి, జెడ్ఎన్. బుజ్జి, పి.వీణాదేవి, సీపీవో ఎల్. అప్పల కొండ, వివిధ శాఖల జిల్లా, అధికారులు, పాల్గొన్నారు.